నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com

48 గంటల పాటు నీటి సరఫరా బంద్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పాలమూరు రంగారెడ్డి కెనాల్ తిమ్మాజీపేట మండలం గుమ్మకొండ వద్ద నాగసాల నీటి శుద్ధి కేంద్రానికి మరమ్మతుల నిమిత్తం 48 గంటల పాటు మంచినీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాహక అధికారి పుట్ట వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19-09-2024 ఉదయం 8:00 గంటల నుండి 21-09-2024 ఉదయం 8:00గంటల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి కెనాల్ తీయటంకు తిమ్మాజీపేట మండలం గుమ్మకొండ వద్ద నాగసాల నీటి శుద్ధి కేంద్రానికి వచ్చే పైపులైన్ అడ్డంగా ఉన్నదున్న అట్టి పైపులైన్ బ్రిడ్జీ మీదికి మార్చేందుకు నీటి సరపరా నిలిచిపోతున్నట్లు తెలిపారు. ఇట్టి పని పూర్తి కావడానికి దాదాపు 48 గంటలు నీటి సరపరా ఆపివేస్తున్నట్లు పేర్కొన్నారు.. దీంతో నాగసాల నుంచి నీటి సరపరా అయ్యే జడ్చర్ల, దేవరకద్ర ,మహబూబానగర్ ఆసెంబ్లీ నియోజకర్వార్గాలలోని మొత్తం 458 గ్రామాలు, బూత్పూర్ మున్సిపాలిటీ పూర్తిగా జడ్చర్ల, మహబూబ్ నగర్ మున్సిప్లిటీ లో పాక్షికంగా నీటి సరఫరా ఉండదని తెలిపారు.

ఓటర్ లిస్ట్‌పై అభిప్రాయాలు వెల్లడించండి : కలెక్టర్



మహబూబ్ నగర్ : పంచాయతీ ఎన్నికల కొరకు ఓటరు జాబితాలో చేయవలసిన మార్పులు, చేర్పులను ఈ నెల 21వ తేదీ లోపు అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజ కీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, ఓటరు జాబితాలో సవరణలు చేయడం వం టివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు సహకారం అందిం చాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణలు , మార్పు చేర్పులు, జాబితాలో చనిపోయిన వారి పేర్లను, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు ,చిరునామా మార్పు,తప్పులను సరిదిద్దడం వంటివి తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, డీపీఓ పార్థసారధి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి ఎం.డీ ఇద్రిస్, బీజేపీ నుంచి రాజేందర్ రెడ్డి , సీపీఐ నుంచి బాలకిషన్, సీపీఐ(ఎం) నుంచి రాజ్ కుమార్, టీడీపీ నుంచి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో.. పొరుగు సేవలు ఎందుకు..?

- అత్యవసర సేవల్లోనూ.. పాలకుల నిర్లక్ష్యం
- క్రమబద్ధీకరించాలని వేడుకుంటున్న ఆరోగ్య మిత్రలు
- కనీస వేతనానికి నోచుకోని ఆరోగ్య సేవకులు
- విధులు వదలి పోరుబాటలో ఉద్యోగులు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో పనిచేసే ఆరోగ్య మిత్రలు రోడెక్కారు. క్రమబద్ధీరణ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన మొదలు పెట్టారు. నెలకు రూ. 13,350 ఇచ్చి వీరిని శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని జీఓ నెంబరు 60 ప్రకారం ప్రతి నెల రూ. 22750 చెల్లించాలని కోరుతూ... వీరు ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. ఫ్రంట్ వారియర్స్‌గా వైద్య శాలల్లో అత్యవసర పరిస్థితుల్లో అటు రోగులకు ఇటు వైద్య సిబ్బందికి సేవలు అందిస్తున్న ఆరోగ్య శ్రీపై శీత కన్ను వదే యాలని ఆరోగ్య మిత్రలు, ప్రజా సంఘాలు కోరు తున్నారు. బుధవారంతో ఆరోగ్య మిత్రలు సేవలు నిలిపే యడంతో ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు తీవ్ర ఇబ్బందులు పడతారు. ముఖ్యంగా ఆరోగ్య మిత్రలు లేకపోతే ఇటు ప్రభుత్వ అటు ప్రయివేటు డాక్టర్లు సైతం ఆరోగ్య శ్రీలో సేవలు కొన సాగించే అవకాశాలు లేవ< పలువురు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. 2007 నుంచి మన రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ సేవలు కొనసాగిస్తున్నారు. అతి తక్కువ వేత నంతో ఆరోగ్యమిత్రల సేవలను గుర్తించి వీరిని డాటా ఆపరేటింగ్ ఆఫీసర్‌గా గుర్తించి నెలకు వేతనం రూ.22750లు చెల్లించాలని కోరు తున్నారు. ఏళ్లతరబడి సేవలు చేసినా.. వీరిని శ్రమదోపిడీకి గురిచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. తెలంగాణలో 340 ప్రభుత్వ , ప్రయివేటు ఆసుపత్రుల్లో 912 మంది ఆరోగ్య మిత్రలు పనిచేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 33 మంది, నాగర్‌కర్నూల్ లో 26, వనపర్తిలో 13, నారాయణపేటలో 12, గద్వాలలో 10 మంది ఆరోగ్య శ్రీ మిత్రలు పని చేస్తున్నారు. వీరిని సూపర్‌వైజింగ్ చేయ డానికి 80 మంది టీమ్‌లీడర్లు, జిల్లా మేనేజర్లు 33, జిల్లా కోఆర్డినేటర్లు 33 మంది ఉంటారు. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో 45 ఆసుపత్రులలో ఈ సేవలు అందుబా టులో ఉన్నాయి. 94 మంది ఆరోగ్య మిత్రలు విధులు నిర్వహిస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ సేవలు 20 ప్రభుత్వ 15 ప్రయివేటు ఆసుపత్రులో అందు బాటులో ఉన్నాయి. వనపర్తిలో 9, నారాయణపేటలో 5, గద్వాలలో 4 ఆసు పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నారు. ఆరోగ్య మిత్రలో పనిచేస్తున్న వారంతా నైపుణ్యం కల్గిన వారే ఉన్నారు. వీరిని డాటా ఆపరేటర్లుగా నియమించాలని కోరు తున్నారు. కాం ట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా చెల్లించాలి. ఔట్‌సోర్సింగ్ కాకుండా కాంట్రా క్టులో తీసు కోవాలని కోరుతున్నారు. రాబోయే పీఆర్‌సీలో టీఏ, డీఏ కలుపుకొని నెలకు రూ. 35 చెల్లిం చాలని కోరు తున్నారు. 16 ఏళ్లుగా పీహెచ్‌సీలో పనిచేస్తున్న వారిని తిరిగి విధు ల్లోకి తీసుకోవాలి. విధుల నిర్వహణలో చని పోయిన ప్రతి ఆరోగ్య శ్రీ మిత్రకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. ఉద్యోగు లందరికీ హెల్త్‌కార్డులు అందజేయాలని కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..



ఉద్యోగ భద్రత కల్పించాలి. మేమంత నైపుణ్యం కల్గి ఉన్నాం. కనీస వేతనాలు అమలు చేయాలని గత 10 ఏళ్ళుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదు. గతంలో ఆరోగ్య శ్రీ ట్రస్టు భవనంలో సీఈఓ సమక్షంలో చర్చలు జరిగాయి. వారం రోజుల్లో పరిష్కారం చేస్తామన్నారు. ఇప్పటికైనా పరిష్కారం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం.

- అంజనేయులు, ఆరోగ్యమిత్ర, ఎస్‌వీఎస్, మహబూబ్‌నగర్

వేతనంతో కూడిన ప్రసూతి సేలవులు ఇవ్వాలి..



మహిళలకు ప్రసూతి సమయంలో వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలి. ముఖ్యంగా ఉద్యోగ భద్రత లేకుండా పోయింది. కనీస వేతన చట్టం అమలు చేయడం లేదు. అనేక మంది మొదటి నుంచి సేవలు చేస్తూ... ఆర్థికంగా కుంగిపోయి ఉన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలి.

- తిరుపతమ్మ, ఆరోగ్య మిత్ర , ఎస్‌వీఎస్ హాస్పిటల్, మహబూబ్‌నగర్.

ఆరోగ్యశ్రీ సేవలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్చలు చేయాలి..



ముఖ్యంగా పేదలు అనేక మంది ఆరోగ్య మిత్ర సహాయంతో వైద్య సేవలు అందుకుంటున్నారు. వీరు సమ్మెలోకి దిగితే వీరికి వైద్యపట్ల అంతరాయం ఏర్పడుతుంది. వీరికి కనీస వేతనాలు అందించి ఆదుకోవాలి. డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ ఇచ్చి ఉద్యోగ బద్రత కల్పించాలి. వీరి సమ స్యల పరిష్కారంలో ఆల స్యం చేస్తే.పేదలకు ఆరోగ్య శ్రీ చికిత్సలకు దూరమయ్యే అవకాశాలున్నాయి.

- నల్లవెల్లి కురుమూర్తి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, మహబూబ్‌నగర్.

నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వెల్ఫేర్ బోర్డు ను ప్రైవేట్ బీమా సంస్థలకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు భవన నిర్మాణ సంఘం నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదట ధర్నా కు భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గోనెల రాములు ,వరద గాలన్న , కోశాధికారి తిరుమలయ్య తెలిపారు . జిల్లాలోని భవన నిర్మాణ, అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ లోని తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీ షన్లు ,ప్లంబర్లు, పెయింటర్లు ,టైల్స్ అండ్ గ్రానైట్ వర్కర్స్ చేత్తు కూలీలు, అడ్డా కూలీలు,కార్పెంటర్స్ వెల్డర్స్, వడ్రంగి, ఇటుక రాయి కంకర కొట్టేవారు తదితరులు ఈ ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు . ప్రధానంగా వెల్ఫేర్ బోర్డును ఎత్తివేసి ఆలోచనతోనే వెల్ఫేర్ బోర్డులో నిధులు అన్నిటిని ప్రైవేటు భీమా సంస్థలకు అప్పజెప్పడం అంటేనే ప్రైవేటీకరి ంచడంలో భాగ మైనని తెలిపారు. వెల్ఫేర్ బోర్డులో రూ.3600 కోట్లు జమ ఉన్నాయని, వాటిని ఏ విధంగానైనా కొల్లగొట్టడానికి ప్రైవేట్ సంస్థలకు దారా దత్తం చేయడానికి ఎల్‌ఐసీ, ఇతర ప్రైవేట్ బీమా సంస్థలకు అప్పజెప్ప బోతున్నారని, భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వ నిర్వహి ంచాలని, పెండింగ్ క్లేములు అన్నిటిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే కలెక్టరేట్ ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

22న సాహితీ పురస్కారాల ప్రదానం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ గైడ్స్ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీన మధ్యాహ్నం 2గంటలకు సాహితీ పురస్కారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాళోజీ పురస్కారాన్ని డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావుకు , పాకాలా యశోధారెడ్డి పురస్కారాన్నికె.వీణారెడ్డిలకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి , ఆచార్య మసన చెన్నప్ప, ప్రముఖ ఆంగ్ల రచయిత డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి , డీఈఓ రవీందర్ తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

23న చలో సంక్షేమ భవన్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని, కాలేజీ విద్యార్థుల పాకెట్ మనీ, హాస్టల్ విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ఈ నెల 23న హైదరాబాదులోని సంక్షేమ పవన్ నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కురుమయ్య తెలిపారు. బుధవారం సీఐటీయూ కార్యాలయం దగ్గర ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఏం మాణిక్యం రాజు, ఎం కురు మయ్యలు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి హాస్టల్ విద్యార్థుల మెస్,కాస్మోటిక్ చార్జీలు పెరగక పోవడం వల్ల విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. కాలేజీ విద్యార్థులకు ప్యాకెట్ మనీ మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉం దని, వాటిని విడుదల చేస్తూ, ప్యాకటి మని వేయి రూపాయలకు పెంచా లని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 55 బిల్డింగులు అద్దె భవనాల్లో నడుస్తు న్నాయని వాటికి సొంత భవనాలు నిర్మిం చాలని అన్నారు. ఈ నెల 23న జరిగే ధర్నాకు హాస్టల్ విద్యా ర్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు రాములు,టౌన్ నాయకులూ వేణు, పెంటయ్య, ఎల్లప్ప, పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని స్థానిక వీరన్నపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ అన్నారు. పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కరాటే శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలపాటు జరిగే ఈ కరాటే శిక్షణను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాంప్రసాద్, శ్రీనివాస్, వీరాచారి, కరాటే మాస్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ తెలంగాణ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ - మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు నారాయణగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో బాలికల పాఠశాలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన మండల అధ్యక్షునిగా భీమ్ రెడ్డి,మండల కార్యదర్శిగా పొట్టి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా నర్సిములు, మహిళ ఉపాధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా మంజుల,కార్యదర్శిగా రమేష్,మహిళ కార్యదర్శిగా వనజలత, ఉపాధ్యక్షులుగా రేణుక,కార్యదర్శి అంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటయ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,జైపాల్ రెడ్డి, విజయ్ ఆనంద్ రెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ - మహమ్మదాబాద్

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ అన్నారు. బుధవారం మహమ్మదాబాద్,గండీడ్ మండలాల్లో పాఠశాలలో సభ్యత్వ క్యాంపియన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, గండీడ్ మండల అధ్యక్షుడు గంట వెంకటయ్య ప్రధాన కార్యదర్శిలు సాయన్న, గోవిందు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం ..

నవతెలంగాణ - రాజాపూర్

తిర్మలాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగే ఎస్‌జీఎఫ్ మండలస్థాయి టొర్నమెంట్‌కి యువ రైతు కట్ట సంతోష్ కుమార్ రూ. 20,000 వేలు ఆర్థిక సహాయం అందించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో టోర్నమెంట్ నిర్వహణకు ఆర్థిక సహాయ సహకారాలకు అందించడంతో జెడ్పీహెచ్‌ఎస్ తిరుమాలాపూర్ పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపధ్యాయులు హృదయపూర్వక ధ్యవాదములు తెలిపారు.అలాగే ఐడియాల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చుక్క మల్లేష్ రూ.5,000 , గ్రామ బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు పుల్లారెడ్డి రూ.5,000లు అందించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్



నవతెలంగాణ - బాలానగర్

ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని వార్డులను, ఓపిని పరిశీలించారు. ఆస్పత్రిలో డాక్టర్లు ,సిబ్బంది హాజరును కలెక్టర్ పరిశీలించారు. ఓపీ ఎలా ఉందని ఆస్పత్రి ద్వారా సేవలు ఎలా అందిస్తున్నారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మితను ప్రశ్నించారు. ఈనెల ఎన్ని ప్రసవాలు జరిగాయని గత నెల ఎన్ని కాన్పులు జరిగాయని అడగగా ఈ నెలలో 4 గత నెల 11 ప్రసవాలు జరిగినట్లు డాక్టర్ తెలిపారు. ఫీవర్ కేసుల గురించి అడగగా, ఈ నెలలో ఒక డెంగ్యూ కేసు మాత్రం నమోదయిందని, ఎలాంటి చికెన్ గునీయ కేసులు రాలేదని ,జ్వరం కేసులు సైతం లేవని తెలిపారు. ఈ నెలలో ప్రసవం అయ్యే కేసుల పరీక్షల పై ఆరా తీయగా 39 ఈ డి డి కేసులు ఉన్నాయని డాక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో ముఖా ముఖీగా మాట్లాడారు. 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం లో ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు బోధిస్తుండగా, పాఠశాలకు ఎక్కడినుండి వస్తున్నారని భోజనం ఎలా ఉందని? అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో లక్ష్యాన్ని సాధించేందుకు టీచర్ల ద్వారా కెరీర్ గైడెన్స్ తీసుకోవాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. వచ్చే పదవ తరగతి ఫలితాలలో మంచి జీపీఏ సాధించాలని అన్నారు. తెలుగు మీడియం 10 వ తరగతి విద్యార్థులగదిలోకి వెళ్లి ఉపాధ్యాయుడు ఉపవాచకం లో రామాయణం పాఠం చెప్తుండగా, రామాయణం కు సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి కూరగాయలు అందించేలా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ సయ్యబా సుల్తానాను ఆదేశి ంచారు. ఎప్పటికప్పుడు పేరెంట్స్ కమిటీ మీటింగ్ ను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను తని ఖీ చేశారు. అనం తరం కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహ సీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బందితో ధరణి, తదితర అంశాలపై సమీక్ష నిర్వహి ంచారు. ధరణి దరఖా స్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్క రించాలని ఆదేశించారు . మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీఆర్వోలకు ఇది వరకే గ్రామాలు కేటాయించడం జరిగిందని, కేటాయించిన గ్రామాల వారిగా వీఆర్వోలు గ్రామాలకు వెళ్లి వివిధ అంశాలపై నివేదిక సమర్పించేలా చూడాలని తహసీల్దారును ఆదేశించారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణ విలీనమే : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విలీనం దీనమే అని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు బుధవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ రూరల్ మండల్ మచ్చన్ పల్లి గ్రామంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లర్ గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల నాయకులు హన్మంతులూ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట లో భాగంగా 1946 జూలై 4న మొదటి అమరవీరుడు దొడ్డి కొమరయ్య మరణంతో సాయుధ పోరాటం ప్రారంభమై 1951 సెప్టెంబర్ 17వ తేదీన ముగిసిందని. ఈ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఏ సంబంధం లేని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దాని పరివారశక్తులు నేడు విమోచన అని రకరకాల మాట లతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. నైజాం నవాబు కు వ్యతిరేకంగా మతాలకతీతంగా కులాలకు అతీతంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ బౌద్ధ అన్ని వర్గాల వారు నిజాం అరాచకాలను, ఆయన తాబేదారులు అయినా పటేల్, పట్వారిలకు, దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాడి 4,000 మంది కార్యకర్తలు అమరులయ్యారన్నారు. నైజాం ప్రభుత్వం లొంగి పోవడానికి ఆ రోజుల్లో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూస్వామ్య దోపిడీకి వ్యతి రేకంగా పటేళ్ల పట్వారి అరాచకాలకు వ్యతిరేకంగ సాకలి ఐలమ్మ, దొడ్డి కొమ రయ్య ,రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, భీమిరెడ్డి నరసింహారెడ్డి ,మల్లు స్వరాజ్యం ,సత్యావతి ,మల్లు వెంకట నరసింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమిల నా గిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావుల నాయకత్వంలో పోరాటం ఉద్రత రూపం దాల్చిందని తెలిపారు. నేడు విమోచన విముక్తి విద్రోహం అనే శక్తులు ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చరిత్రను వక్రీకరిస్తున్నాయని అన్నారు. అంతకుముందు సీతారాం ఏచురి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వి హన్మంతు, దున్న ఖాదర్, శివలిల, బల్లకిష్టయ్య గౌడ్, రమేష్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ, కాంగ్రెస్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవతెలంగాణ - జడ్చర్ల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ, కాంగ్రెస్ వక్రీకరిస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు , సీఐటీయూ జిల్లా నాయకులు వీరాంజనేయులు అన్నారు.మంగళవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వారోత్సవాలను జడ్చర్ల డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కళాభవన్ లో దీప్లా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సా యుధ రైతాంగ పోరాటం 1946 నుంచి 1951 వరకు 5 సంవత్స రాల పాటు నిజాం, భూస్వాములకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహెూత్తర పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని అన్నారు. ఈ పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజానీకానికి పంపిణీ చేయ డం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4 వేలమంది కమ్యూనిస్టు కార్యకర్తలు, ప్రజలు మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ జగన్, పొలామోని వెంకటయ్య టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు ఆర్ నర్సింలు, నాగయ్య, కృష్ణ , కేవీపీఎస్ నాయకులు శంకర్ నాగరాజు, జిల్లా ఏడబ్ల్యూఏజెడ్ నాయకులు ఎండీ మున్నా, ఉపాధ్యాయులు, వ్యవసాయ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఓజోన్ పొర గురించి తెలుసుకోవాలి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఓజోన్ పొర అవశ్యకత సునీత వల గురించి ప్రతి విద్యార్థి తెలుసు కోవాలని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం కళాశాలలో ఓజోన్ డే నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మ , అనురాధ, రసాయన శాస్త్ర విభాగ అధిపతి అనిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలోనే ..

మేదరుల సంక్షేమానికి ప్రాధాన్యత : మాజీమంత్రి



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

తెలంగాణ తెలంగాణలో బీఆర్‌ఎస్ పాలనలోని మేదరుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ప్రపంచ వెదురు దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ మా హయాంలో మేదరుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కౌన్సిలర్లు గణేష్, రామ్ లక్ష్మణ్ , సీనియర్ నాయకులు సాయిలు, శ్రీనివాసరెడ్డి, గణేష్ ,భాస్కర్ కిషన్ పవర్, మేదరి సంఘం జాతీయ అధ్యక్షులు వెంకటరాముడు, గౌరవాధ్యక్షులు రాజేందర్ పట్టణ అధ్యక్షులు సత్యం, యువత అధ్యక్షులు సుధాకర్, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

మేదరి సంఘం అభివృద్ధికి కృషి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

చేతివృత్తితో అందర్నీ ఆకట్టుకునే కళావృత్తులను తయారు చేసే మేదరి సంఘ ప్రతినిధుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం వెదురు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని రోడ్డులు, భవనాల అతిథి గృహ సమీపంలో ఏర్పాటు చేసిన స్టాల్ వాళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ త్వరలోనే శ్రీ కేతేశ్వర స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్,జనరల్ సెక్రటరీసిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను ప్రకటించాలి : తపస్

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించవలసిన పెండింగ్ డీఏలు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీ ఆర్ సీ నీ వెంటనే ప్రకటించాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం సభ్యత్వ నమోదులో భాగంగా మూసాపేట్ మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయుడు, మండల అధ్యక్షుడు రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డీఎలు ప్రకటి స్తా మని, 6 నెలల్లో పీఆర్ సీ ప్రకటి స్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలు కావస్తున్న కనీస డీఏ లు కూడా ఇవ్వక పోవడం శోచనీయమని అన్నారు. 317 జీ ఓ సమస్యలు పరిష్క రిం చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు లక్ష్మీనారాయణ, గంగ వీరన్న, ఉపాధ్యాయులు రాఘ వేందర్, నర్సింహారెడ్డి, ఆనంద్, గీత, సుగుణ, శశికల, రాజు తదితరులు పాల్గొన్నారు.

22న సీతారాం ఏచూరి సంస్మరణ సభ

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్

నవతెలంగాణ -వనపర్తి

ప్రజా ఉద్యమ నాయకుడు సీపీఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభను వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచర్ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో ఈనెల 22వ తేదీన నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య వక్తగా సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపీ కామ్రేడ్ పెనుమల్లి మధు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ హాజరవుతారని పేర్కొన్నారు. వారితోపాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ప్రజా వైద్యుడు డాక్టర్ మురళీధర్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాముడు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సంస్మరణ సభకు జిల్లా నలుమూలల నుంచి సీపీఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సంస్మరణ సభ అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులతో తెలంగాణ సాయుధ పోరాటం అంశంపై నాటక ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని శ్రీప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు వరద బాధితుల సహాయం కోసం బుధవారం పట్టణంలోని ప్రధాన వీధుల్లోని దుకాణదారులతో పాటు వారి తల్లి దండ్రుల నుంచి విరాళాలు సేకరించారు. విద్యార్థులు సేకరించిన మొత్తం రూ.16,916ను గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో అందజేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ షబ్బీర్ తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి నుంచి ఖిల్లా ఘణపురం వెళ్లే ప్రధాన రహదారి సోలిపురం నుంచి ఖిల్లా ఘణపురం మండల కేంద్రం వరకు 10 కిలోమీటర్ల మేర రోడ్లు భవనాల శాఖ నిధులు రూ. 6 కోట్ల 60 లక్షలతో చేపట్టిన బీటి రోడ్డు నిర్మాణం పనులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం శిలాఫలకం వేసి ప్రారంభించారు. పూర్తి శిథిలావస్థగా మారిన రోడ్డుపై ప్రయాణించేందుకు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయించి నేడు రోడ్డు నిర్మాణానికి తలపెట్టమని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో వనపర్తి మహబూబ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారి సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు, ఖిల్లా ఘనపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రజాపాలన

• మున్సిపల్ చైర్మన్ మహేశ్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేశ్

నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రజల వద్దకే ప్రజాపాలనను కొనసాగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు కలిసి బాధితుల ఇంటి దగ్గరికి వెళ్లి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వనపర్తి పట్టణం, మున్సిపాలిటీ పరిధిలో 16 మంది బాధిత కుటుంబాలకు 4,84000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెం కొండ, శశాంక్ సాగర్, అస్లాం, జాంగిర్, బషీర్, ముఖిద్, ఆవుల రాజు, జి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల ఎంఈఓగా శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండల ఎంఈఓగా శ్రీనివాస్ గౌడ్ ఎంఆర్‌సి కార్యాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం, విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఉపాధిహామీ సిబ్బంది, కూలీలు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో బుధవారం జెడ్‌పి హెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజ శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం గోవర్ధనగిరి, గోపాలదిన్నె క్రాస్ రోడ్ వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ అంగన్వాడి కేంద్రంలో బుధవారం అంగన్వాడీ టీచర్ జ్యోతి, సూపర్వైజర్ భారతి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి చిన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించడంతో పాటు ఆరు నెలల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలోనే అన్నప్రాసన కార్యక్రమాలను చేపడుతున్నామని వారు తెలిపారు. అనంతరం పిల్లలు వారి తల్లిదండ్రులతో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు...?

• గతుకుల రోడ్డు, దుమ్ము ధూళితో వాహనదారులు, పట్టణ ప్రజల ఇబ్బందులు
• ఆందోళనలో రోడ్డువిస్తరణ బాధితులు
• సత్వరమే పనులు పూర్తి చేయాలని డిమాండ్



రోడ్డుపై లేచిన దుమ్ము

రోడ్డు విస్తరణ కోసమంటూ ఏడాది క్రితం ఇండ్లు, షాపులను కూల్చిన పాలకులు పనులు అర్ధాంతరంగా వదిలేయడంతో రోడ్లు, డ్రైనేజీలు ధ్వంసమై దుమ్ము, ధూళి, దుర్వాసనతో ఇండ్లల్లో ఉండలేక పోతున్నామని సమీపవా సులు వాపోతున్నారు. ఇంట్లో ఏది ముటుకున్నా.. దుమ్మే ఉంటుందని కనీసం అన్నం కూడా తినలేక పోతున్నామని ఈ బాధ ఇంకెన్నాళ్లు భరించాలని వారు ప్రశ్నిస్తున్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ధ్వంసమైన డ్రైనేజీ

నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం సుభాష్ చౌరస్తా నుంచి జూరాల కెనాల్ వరకు దాదాపు 500 మీటర్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టింది. ఇందులో భాగంగా మున్సిపల్ అధికారులు రోడ్డు కిరువైపులా 90 శాతం ఇండ్లు, దుకాణాలను తొలగించారు. మిగితా 10 శాతం బాధితులు పరిహారం చెల్లించాకే ఇండ్లను తొలగించాలంటూ అసెంబ్లీ ఎన్నికల ముందు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం పరిహారం, లేక ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాటయించాకే ఇండ్లను తొలగిస్తామని లేకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చ రించడంతో మున్సిపల్ అధికారులు ఇండ్ల తొలగింపు ప్రక్రియ నిలిపివేశారు. ఎన్నికలు పూర్తై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఎనిమిది నెలలు కావొస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. రోడ్డు కిరువైపులా ఇండ్లు, షాపులను తొలగించడంతో గతంలో ఉన్న డ్రైనేజీలు, రోడ్లు ధ్వంసం కావడంతో పాటు దుమ్ము ధూళి కండ్లలో పడుతుండడంతో ఇబ్బందులు పడుతు న్నామని వాహనదారులు వాపో తున్నారు. అలాగే మురుగు నీరు ఇండ్ల ముందు పారుతండడంతో పాటు వాహనాల రాక పోకల తో 24 గంటలూ దుమ్ము వస్తుండడంతో ఇండ్లల్లో ఉండలేక పోతున్నామని, కనీసం అన్నం, నీళు కూడా తాగ లేక పోతున్నామని ఇండ్లు పాక్షికంగా కోల్పోయిన బాధి తులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కాగా గత ప్రభుత్వం పెబ్బేరులో 220 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. వాటిలో 64 ఇండ్లు రోడ్డు విస్తరణలో పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారికి ఇస్తామని, పాక్షికంగా కోల్పోయిన వారి కి ఇంటి స్థలాలు ఇస్తామని అప్పట్లో పాలకులు హామీ ఇచ్చారు. కానీ ఇప్ప టికీ హామీగానే మిగిలిపోయిందని అన్ని కోల్పోయి రోడ్డున పడ్డామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిధుల కొరత

రోడ్డు విస్తరణలో ప్రస్తుతం 10 శాతం ఇండ్లను తొలగించడంతో పాటు రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంటు స్తాంభాలను మార్చాల్సి ఉంటుంది అందుకు గాను రూ.20 లక్షలు, [illegible] కిరువైపులా డ్రైనేజీ నిర్మాణం కోసం మంజూరైన రూ.2.80 కోట్లు నిధులకు అగ్రిమెంట్ పూర్తి చేసి పనులు ప్రారంభించాలి. ఈ పనులు పూర్తి చేయా లంటే పురపాలికలో నిధుల కొరత ఉందని పాలకవర్గం అంటున్నారు. ప్రభుత్వమే చొరవ తీసుకొని నిధులు కేటాయించి పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యేతో పాటు మంత్రి జూపల్లికి, ఎంపీ మల్లురవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి, జిల్లా కలెక్టర్‌కు విన్నవించినట్లు పాలకమండలి తెలిపింది. ఈ పనులు పూర్తయితే బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేసేందుకు గుత్తేదారుల సిద్ధంగా ఉన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి ఇండ్లు దుకాణాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.

దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయాం. ఇప్పటివరకు న్యాయం జరగక పోగా పనులు నిలిచిపోవడంతో నిత్యం జిల్లా కేంద్రానికి వచ్చి పోయే వాహనాల వల్ల దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వారు శ్వాససంబంధ వ్యాధిన పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించి న్యాయం చేయాలి.

- శ్రీధర్ రెడ్డి, బాధితుడు

ఇంటి స్థలాలు కేటాయించండి



రోడ్డు విస్తరణలో మా ఇల్లు పోతుంది. ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పింది. కానీ అవి పట్టణానికి రెండు కిలో మీటర్ల దూరంలో ఉండడంతో ఇబ్బందిగా ఉంటుంది. పట్టణ సమీపంలో ఇంటి స్థలం కేటాయించి కొత్తగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి.

- అలివేల, బాధితురాలు

గతుకుల రోడ్లతో ఇబ్బందులు



జిల్లా కేంద్రానికి అవసరాల నిమిత్తం తరచూ పెబ్బేరు నుండి వెళ్తుంటాం. రోడ్డు విస్తరణ పనులు నిలిచి పోవడంతో రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. గతుకుల రోడ్లపై ప్రయాణం ఇబ్బందికరంగాఉంది. పురపా లకవర్గం, ప్రభుత్వం స్పందించి రోడ్డు విస్తరణ పను లను పూర్తి చేసి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

- చంటి, వాహనదారుడు

ప్రభుత్వానికి నివేదించాం



రోడ్డు విస్తరణపై మున్సిపల్ కమిషనర్ ఆదిశేషును వివరణ కోరగా పనులు చేపట్టి ఏడాదికావస్తున్న విష యం వాస్తవమే. ఇండ్లు కోల్పోతున్న వారి నుంచి వ్యతిరే కత రావడంతో తొలగింపు ప్రక్రియ నిలిచిపోయింది. వా రు డబుల్ బెడ్ రూమ్‌కు బదులుగా ఇంటి స్థలం కేటా యించి కొత్తగా డబుల్ బెడ్ రూమ్ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు. మున్సిపాలిటీ తరపున ప్రభుత్వానికి నివేదించాం.

- ఆదిశేషు, మున్సిపల్ కమిషనర్

బీజేపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదు

• రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సహించబోం
• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని విమర్శలు చేస్తున్న బీజేపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీపై బీజేపీ నాయకులు, ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, ఇందిరా గాంధీకి పట్టిన గతే నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడిన తన్విందర్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి జైల్లో ఉంచాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ విషయంలో కనీసం స్పందించలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో..

పెబ్బేరు: ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీపై సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వ ర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తాలో పార్టీ శ్రేణులు సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ సమ గ్రత కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర రాహుల్ గాంధీ కుటుంబానిదని, ఎన్నికల వేల మత విద్వే షాలు రెచ్చగొట్టే సంస్కృతి ఆర్ఎస్ఎస్, ఆ పార్టీ మాతృ సంస్థ బీజేపీ పార్టీదని, ఇప్పుడు కొత్తగా లౌకిక వాదాన్ని తెరమీదకు తెచ్చి రాహుల్ గాంధీ మాటలను వక్రీకరించి పబ్బం గడుపుకోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విజయ వర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాశ్ రెడ్డి, సత్యం, యుగంధర్ రెడ్డి, గంధం రాజశేఖర్, వెంకటాయ గౌడ్, వినయ్, సత్య రెడ్డి, శివ సాయి, సహదేవుడు, రామన్ గౌడు, రంగా తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి పట్టిన గతే ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి పడుతుందన్న బీజేపీ నేత తన్వీందర్ సింగ్ వ్యాఖ్యలపై మండి పడుతూ మండల కాంగ్రెస్ నాయకులు మదనాపురం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ స్వాములుకు బుధవారం పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, మండల నాయకులు, సాయిబాబ, దంత నూర్ వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

మహారాష్ట్ర శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్, బిజెపి నేత తన్వీందర్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో బుధవారం కొత్తకోట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, బీచుపల్లి యాదవ్ తది తరులు ఫిర్యాదు చేశారు. ఇద్దరిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్‌జే బోయోజ్,కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు శేఖర్‌రెడ్డి, సాయిరెడ్డి, మాసన్న, సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మోహన్ రెడ్డి, బాలకొండయ్య యాదవ్, బీసీ సెల్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్ రెడ్డి, నవీన్ రెడ్డి,శ్రీకాంత్, వల్లమాన్ శ్యామ్,ఎండి తయాబ్, లక్ష్మయ్య యాదవ్, బాలరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యం కోసమే వరండా తొలగింపు

• కౌన్సిలర్ మంద అక్కమ్మ



మాట్లాడుతున్న అక్కమ్మ

నవతెలంగాణ- పెబ్బేరు

పట్టణ ప్రజల సౌకర్యం కోసమే మహిళా సమాఖ్య భవనం వరండ బాగాన్ని తొలగించినట్లు రెండో వార్డు కౌన్సిలర్, సామాజిక వేత మంద అక్కమ్మ తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు ప్రజలు సరియైన బాట లేక ఎన్నో సం వత్స రాలుగా ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. ఈ విషయంపై అధికారులు ఎవ్వరూ స్పందించడం లేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగించక పోవడంతో పిచ్చి చెట్లు పెరిగి, అసాంఘిక కార్యకలాపాలకు నెలవై, నిరూపయోగంగా వున్న మహిళా సమాఖ్య భవనం వరండ భాగాన్ని మాత్రమే ప్రజల అభిప్రాయం మేరకు కూల్చివేశామని తెలిపారు. దీంతో పక్క వార్డు పరిధిలో ఉన్న విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులకు సౌలభ్యంగా ఉండడంతో పాటు, వారంతపు సంతకు వెళ్లే జనానికి దారి ఏర్పడిందన్నారు. దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుండగా కొంత మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా సంఘాల నాయకురాలు పని కట్టుకొని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకుల మాటలు విని నిజా నిజాలు తెలుసుకోకుండా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి జోక్యం చేసుకోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -వనపర్తి

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా వయోవృద్ధులకు సేవలందిస్తున్న సంస్థలు, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వయోవృద్ధుల నుంచి పురస్కారాల కోసం రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వనపర్తి జిల్లా సంక్షేమ శాఖ అధికారి అరుంధతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు హైదరాబాద్ మలక్పేట లోని నల్గొండ క్రాస్ రోడ్ బస్ స్టాప్ పక్కనున్న దివ్యాంగుల సంక్షేమ శాఖ భవనంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అప్లికేషన్ ఫారాలను www.wdsc.Telangana.gov.in వెబ్సైట్ నుంచి పొందాలని సూచించారు. ఇతర వివరాలకు 9652394751, 040- 245590480 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రాథమిక విద్యను ఉపసంహరించుకోవాలి

• డీడబ్ల్యూఓ లక్ష్మమ్మకు అంగన్వాడీల వినతి



వినతి పత్రం ఇస్తున్న నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిడబ్ల్యుఓ లక్ష్మమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అర్వా తాండలోని అంగన్వాడీ కేంద్రంలో మూ డవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. ఐసిడిఎస్‌ను యధావిధిగా స్వతంత్రంగా కొన సాగించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేసి నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని ఐసిడిఎస్ ను విద్య చుట్టూ తిప్పడం సమంజసం కాదన్నారు. ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే కాదని, ఐసిడిఎస్ అంటే మాతా శిశు ,మరణా లను పోషకాహార లోపాన్ని తగ్గించడం స్కూలు మానీ వేసే పిల్లల సంఖ్యను తగ్గించడం ఐసిడిఎస్ లక్ష్యాన్ని ఐసిడిఎస్ వచ్చిన నేపథ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఐసిడిఎస్ స్కీం 1975 అక్టోబర్ రెండున ఏర్పడిందన్నారు. 49 సంవత్సరాలుగా ఐసిడిఎస్ ఒక డిపార్ట్మెంట్గా ప్రత్యేక సంస్థ గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు పోషకాహారం తదితర సేవలు ఈ స్కీం ద్వారా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పేద ప్రజలకు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ స్కీంకు ప్రపంచవ్యాప్తంగానే మంచి గుర్తింపు వచ్చిందన్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ స్కీమును బలోపేతం చేయాలని సూచించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, ఉపాధ్యక్షులు బి.కవిత, నాయకులు డి.కవిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ ఫేర్‌కు ఎంపిక

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగంతీ విద్యార్థి నిఖిల్‌కుమార్ జాతీయ సైన్స్‌ఫేర్‌కు ఎంపికైనట్లు గైడ్ టీచర్ అరవింద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిఖిల్ దీర్ఘకాలిక గాయాలు సంబదిత "స్మార్ట్ బ్యాండేజ్" అనే అంశంపై న్యూ ఢిల్లీలో ఈనెల 17, 18 ,19 తేదీలలో వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు.దీర్ఘకాలిక గాయాలు వాటి సంక్లిష్ట వైద్యం, ప్రక్రియలు మరియు ఇన్ఫెక్షన్లకు గురి కావడం వలన ఆరోగ్య సంరక్షణలో ప్రత్యేకమైన సవాళ్లను ఎదురుకుంటున్నాయని విద్యార్థి తెలియ పరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు నిఖిల్ కుమార్‌ను అభినందించారు.

అన్నదాన కార్యక్రమం



అన్నదానం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ హనుమాన్ నగర్‌లో ఏర్పాటు చేసిన 21 అడుగుల వినాయక మండపం వద్ద బుధవారం మాజీ వార్డు మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మంజుల కరుణాకర్, యాదమ్మ, ఆంజనేయులు, గడ్డమీది గాయత్రి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్

గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com



గ్రామీణ ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాలి : కలెక్టర్

- 28న ఓటర్ల తుది జాబితా

నవతెలంగాణ-కందనూలు

గ్రామీణ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందించాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ కోరారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన వివిధ రాజకీ య పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 13న ప్రచురించబడిన ముసాయిదా ఓటరు జాబితాలపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించవచ్చని తెలిపారు. గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. జిల్లాలో మొత్తం 464 గ్రామ పంచాయతీల పరిధిలోని 4138 వార్డుల్లో మొత్తం 6లక్షల 45వేల 459 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేశామన్నారు. ప్రస్తుత జాబితా సాఫ్ట్ కాపీలను రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. ఇందులో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, 28న తుది ఫోటో ఎలెక్టోరల్ జాబితాను విడుదల చేస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు గ్రామస్థాయిలో నూతన ఓటర్ జాబితా రూపకల్పనలో పలు సందేహాలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందు కు కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రామ్ మోహన్ రావు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి పరామర్శ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

భార్యను కోల్పోయిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు బుధవారం ఆయనను కలిసి పరామర్శించారు. తిమ్మాజిపేట మండలం ఆయన స్వగ్రామం ఆవంచకు ఆయన చేరుకొని శ్వేతారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో మనో స్థైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. జన్మనిచ్చిన తల్లి తర్వాత మరో తల్లి భార్యని అని మీరు నిబ్బరంగా ఉండి మీ కుటుంబ సభ్యులకే కాదు ప్రజలకు మీరు ఎంతో అవసరమని ధైర్యం చెప్పారు.

పాఠశాలకు వంట సామాగ్రి వితరణ

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వంట సామాగ్రి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో వంట సామాగ్రి అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులకు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సన్మానించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి.సలీం, రాంప్రసాద్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం : ఈఈ

నవతెలంగాణ- తెలకపల్లి

మండల కేంద్రంలోని 33 కెవి తెల్కపల్లి లైన్ లో కొత్త %ఉాదీ% స్విచ్ ఏర్పాటు చేయడం కోసం గురువారం ఉదయం 10:30 నుంచి 12 గంటల మధ్యలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏ ఈ శాంతన్ తేజ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని చిన్నముద్దునూర్ , తాళ్లపల్లి, అదేవిధంగా తాడూరు మండల పరిధిలోని పుల్జల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. వ్యవసాయ బోర్లకు త్రీఫేస్ సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే అది సాయంకాలం సింగిల్ ఫేస్ టైంలో కలపబడునని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని వారు కోరారు.

క్రీడాకారుల వివరాలను 23లోగా సమర్పించాలి

కందనూలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, క్రీడాకారుల ఉజ్వల భవిష్యతు కొరకై ప్రణాళిక చేస్తున్న తెలంగాణ క్రీడా పాలసి ద్వారా జిల్లాస్థాయి క్రీడాకారుల నుండి అంతర్జాతీయ క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభను చాటుతున్న వారికి కావాల్సిన సహకారాన్ని, సత్కారాన్ని అందించడంతో పాటుగా మున్ముందు కావాల్సిన సాంకేతిక శిక్షణా సహకారాన్ని అందించే విధంగా అడుగులు వెయ్యటానికి కావాల్సిన సమాచారాన్ని కోరారు. దీనికి సంబంధించి 2019 జనవరి నుండి ఇప్పటి దాకా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడల పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల వివరాలను సంబంధిత పట్టికలో పొందు పరిచి వాటికి సంబందించిన క్రీడల సర్టిఫికేట్‌లను, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ ఫోటో లను జత పరుస్తూ ఈ నెల 23లోగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో వ్యక్తిగతంగా వచ్చి సంతకం చేసి సమర్పిం చాలి. పూర్తి వివరాలకు సెల్ ఫోన్ నెం.9059174909 లేదా నేరుగా జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, రూం నెం.జీ1, ఐడీఓసీ బిల్డింగ్, నాగర్‌కర్నూల్ నందు సంప్రదించగలరు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

- ఎంపీడీవో ఈ.కృష్ణయ్య

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలో జరగబోయే 2024 గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు అధికారులకు సహకరించాలని ఎంపీడీవో ఈ.కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న ఈ సమావేశానికి మండల అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరైతమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తూ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుటకు సహకరించాలని ఎంపీడీవో కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ-బిజినేపల్లి

ఖిల్లా ఘనపూర్ మండలంలోని మామిడి మాడ గ్రామం నుండి బిజినేపల్లి మండలంలోని మంగనూరు గ్రామానికి ట్రాక్టర్ నెంబర్(TS32 T1820)తో ఇసుకను నింపుకొని మంగునూరుకి రాగా మంగళవారం అర్ధరాత్రి పట్టుకొని ట్రాక్టర్‌కు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ యజమాని గోపాల్, మామిడి మాడ గ్రామం ఖిల్లా ఘనపూర్ మండలమని స్థానిక ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి



పెద్దకొత్తపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం సహించేది లేదని డీఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనకి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీ నరసింహ గౌడ్, సీహెచ్ఓ శ్రీనివాసులు, ఫార్మసిస్ట్ సంపత్, ఎంఎల్‌హెచ్‌పీ స్వప్న రాణి తదితరులు ఉన్నారు.

స్వచ్ఛత ఈ సేవ-2024ను విజయవంతం చేయండి

- డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు



నవతెలంగాణ - తెలకపల్లి

స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామాలలో నిర్వహిస్తున్న స్వచ్ఛత ఈ సేవ-2024 రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని డీఆర్‌డీఓ చిన్న ఓబులేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్వయం సహాయక శ్రీ శక్తి భవనం నందు గ్రామ సంఘం అసిస్టెంట్లకు, సీసీలకు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆకస్మికంగా తనిఖీలో భాగంగా డీఆర్‌డీఓ చిన్న ఓబులేసు, ఆర్‌ఎం మహేంద్ర కుమార్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ శ్రీనిధి రికవరికి సంబంధించి ప్రతి గ్రామ సంఘం వారిగా రివ్యూ నిర్వహించి శ్రీనిధి రికవరీ పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చేనెల వరకు పూర్తిస్థాయిలో రికవరీ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఏజెండా వారీగా కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని వివోఏలను కోరారు. ఈ కార్యక్రమాలలో స్వయం సహాయక సభ్యులను పాల్గొనే విధంగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, సీసీలు నరసింహ, నిరంజన్, సుకునయ్య, సుజాత, వివోఏలు జగదీష్, బాబు, ఫరహాద్ బేగం, విజయ, సుధా, భార్గవి, నాగలక్ష్మి, రేణుక, వెంకటమ్మ, శివ, శాంతి, మహాలక్ష్మి, ఉమా, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రభుత్వాస్పత్రి ఆకస్మిక తనిఖీ
- వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

వైద్య అధికారులు, డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ మంత్రిమంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని మంత్రి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో సూపరింటెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులు జారీ చేసి



వారి నుంచి వివరణ తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ స్వరాజ్యలక్ష్మిని ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు పేషెంట్లతో మంత్రి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరియైన సమయానికి రావటం లేదని, తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు. అనంతరం దవాఖానలోని పలు విభాగాలను పరిశీలించారు. దవాఖానకు వస్తున్న పేషెంట్లు వివిధ విభాగాలను తెలిగ్గా గుర్తించేలా సైన్‌బోర్డులు పెట్టాలని సూచించారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలో ఆస్పత్రి అభివృద్ధిపై కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు.



ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు మళ్ళీ పెంచిన వ్యయం

- రూ.4,658కోట్లకు పెంచాలని ప్రణాళికలు సిద్ధం
- రెండేళ్లుగా నిధుల కొరతతో నిలిచిన సొరంగం పనులు
- రేపు ఉప ముఖ్యమంత్రి ప్రాజెక్టు సందర్శన

నవతెలంగాణ-అచ్చంపేట

నల్గొండ జిల్లాకు సాగునీరు అందించాలని ప్రధాన లక్ష్యంతో 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్.రాజశేఖర్ రెడ్డి అచ్చంపేట మండలం మన్నెవారి పల్లి గ్రామ శివారులో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును ప్రారంభించారు. ఢిల్లీకి చెందిన జేపీఆర్ కన్‌స్ట్రక్షన్‌కు అనుమతులిచ్చారు. రూ.2,292 కోట్లతో నిర్మాణం చేయడానికి ఆర్థిక శాఖ అనుమతులిచ్చింది.60నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేయాలని జేపీఆర్ కన్‌స్ట్రక్షన్‌కు నివేదిక ఇచ్చారు. కానీ 15 ఏళ్లుగా ప్రాజెక్టు పూర్తి కావడం లేదు. కానీ నిధుల కేటాయింపు పెంచుతున్నారు. రూ.4658 కోట్ల అనుమతులు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇప్పటివరకు ఆరుసార్లు ప్రాజెక్టు ఖర్చులు పెంచారు. శ్రీశైలం ఎడమ గట్టు జలాశయం నుంచి మన్యవారి పల్లి వరకు 44 కిలోమీటర్లు సొరంగం పనులు తొవ్వాల్సి ఉంది. సొరంగం తవ్వే టన్నల్ బోర్ మిషన్ సాంకేతిక కారణాల వల్ల ప్రాజెక్టు పనులు ముందుకు సాగడం లేదు. తల్ బోరింగ్ మిషన్, ముఖ్యమైన పరికరాలు పంపించడానికి కంపెనీ ప్రతినిధులతో



జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చించారు. సొరంగం తవ్వే టన్నల్ బోరింగ్ మిషన్ పరికరాలు వారం 10రోజుల్లో వచ్చే అవకాశాలు ఉన్నాయని నీటిపారుదల శాఖ అధికారులు తెలుపుతున్నారు.

- **20న ఉప ముఖ్యమంత్రి ప్రాజెక్టు సందర్శన.**

20వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రాజెక్టును సందర్శించనున్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంతటి రజిత

నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేట మార్కెట్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన అంతటి రజిత నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మార్కెట్ యార్డ్ ఆవరణలో పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ముఖ్య అతిథులుగా పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్, మైనార్టీ సెల్ వచ్చి ప్రమాణం స్వీకారాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్ఎంపీ వైద్యుడి లైంగిక వేధింపులు..

- నాగర్‌కర్నూల్ పట్టణంలో వరస ఘటనలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నీ భర్త వల్ల పిల్లలు పుట్టరు. నా దగ్గరికి రా అని తల్లి ముందే నిసిగ్గుగా మాట్లాడి లైంగికంగా వేధించాడు ఒక కామాంధ ఆర్ఎంపీ వైద్యుడు. వివరాల్లోకి వెళ్లే నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆస్పత్రికి ఎదురుగా మినీ ట్యాంక్ బండ్ రోడ్డున గల న్యూ లైఫ్ ఆస్పత్రి ఆర్ఎంపీ వైద్యుడు సమీర్ వద్దకు తాడూరు మండలం యత్మతాపురం గ్రామానికి చెందిన ఒక మహిళ తల్లితో పాటు జ్వరం వస్తే చికిత్స కోసం వచ్చింది. చికిత్స చేస్తున్న తరుణంలో ఆర్ఎంపీ వైద్యుడు సమీర్ ఎన్ని రోజుల నుంచి జ్వరం వస్తుందని చెబుతూ ఎంతమంది పిల్లలని అడిగాడు. పిల్లలు లేరని సదరు మహిళా సమాధానం ఇవ్వడంతో ఎన్ని ఏళ్ళయింది పెళ్లి అయ్యి అని అడగడంతో ఆ మహిళ ఏడేళ్లు అయిందని చెప్పింది . దీంతో ఆ మహిళా తల్లి ఉందన్న సోయిమర్చి ఒక మహిళ అని కూడా చూడకుండా నిర్లజ్జగా మూడు నెలలు తనతో సంసారం చేస్తే పిల్లలు పుట్టిస్తానని చెప్పడంతో అక్కడే ఉన్న తల్లి సదరు ఆర్ఎంపీని గట్టిగా నిలదీసి కొట్టేంత పని చేసింది. ఈ విషయం కుటుంబ సభ్యులకు చెప్పడంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ సహాయంతో గ్రామస్తులు ఆస్పత్రి వద్దకు రాకముందే అక్కడి నుంచి పలయనం చిత్తగించాడు. అతని కోసం గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఎదురుచూసిన రాకపోవడంతో విషయం పాత్రికేయులకు తెలియడంతో అక్కడికి చేరుకున్నారు. సదరు మహిళ జ్వరం ఉండడంతో మరో ఆస్పత్రికి వెళ్లిందన్న విషయం తెలుసుకొని జర్నలిస్టులు అక్కడికి వెళ్లి ఆమెతో జరిగిన విషయం తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా సదరు ఆర్ఎంపీ వైద్యుడు గతంలో అనేక వివాదాలలో ఆరితేరాడు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులతో అంట కాగుతూ తన ఆస్పత్రిని నడుపుకుంటూ చిన్నాచితకా వైద్యులను ఆ పరిసరాలలో లేకుండా నానా రకాలుగా ఇబ్బందులు పెట్టి పారిపోయేలా చేసినట్లు ఆరోపణలున్నాయి. ఇతనికి గత ప్రభుత్వంలో కొందరి అండదండలు ఉండడంతో ఇతను ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. ఒక ఎంబీబీఎస్ డాక్టర్‌ను నామ్ కే వాస్తే ఆస్పత్రిలో పెట్టుకొని అనుమతులు పొంది వైద్యం మాత్రం ఈ ఆర్ఎంపీ సమీర్ మాత్రమే చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గతంలో ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులనే నానా రకాలుగా ఇబ్బందులు పెడితే అప్పట్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ)వారు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే.. ప్రస్తుతం ఒక మాజీ సర్పంచ్, మరి కొంతమందిని సంప్రదిస్తూ బేర సారాలకు దిగుతున్నట్లు తెలిసింది. ఇతనిపై అతని ఫామ్ హౌస్‌లో కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పసరుమందుతో పాటు నాటు వైద్యాన్ని నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు ఆరోపణలు వచ్చిన విషయం విధితమే. అక్రమ సంపాదనకు అలవాటు పడిన సదరు ఆర్ఎంపీ రాజకీయ నాయకుల అండదండలతో తాను ఏమి చేసినా చెల్లుతుందనే విధంగా వ్యవహరిస్తున్నాడనే విమర్శలున్నాయి. గతంలో కూడా ఇతని ఆస్పత్రిలో పనిచేసిన మహిళలు, ఆస్పత్రికి వచ్చిన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తాడన్న విమర్శలున్నాయి. ఇతని ఆస్పత్రికి ఒంటరిగా మహిళలను పంపాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చీమకుట్టి నట్లు కూడా లేకపోవడం పలు విమ ర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసులు ఇతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని మీడి యా ముందల బాధిత మహిళ ఆమె తల్లి వెల్లడించారు. ఇతనిపై పోక్సో లాంటి కఠినమైన కేసులు పెట్టి చట్ట పరంగా శిక్షించాలని పలు ప్రజాసం ఘాలు మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై కలెక్టర్ స్పందించి న్యూ లైఫ్ ఆస్పత్రి డాక్టర్ సెమీర్‌పై చట్టపరంగా చర్యలు తీసు కోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థులను దండిస్తే పాఠశాల గుర్తింపును రద్దు చేస్తాం

- డీఈఓ గోవిందరాజులు

నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను భౌతికంగా దండిస్తూ, మానసికంగా ఇబ్బందులను గురి చేస్తే పాఠశాలల గుర్తింపులను రద్దు చేస్తామని డీఈఓ గోవిందరాజులు హెచ్చరించారు. మండల కేంద్రంలోని మేధాన్స్ ప్రైవేట్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థిపై పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ భౌతికంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచి, విద్యార్థి మానసిక క్షోభకు గురి చేసిన ఘటనపై పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యంపై డీఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్‌ను విధుల నుండి తొలగించాలని సూచించారు. ప్రతి తరగతి గదిలోని విద్యార్థులతో ఆయన మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలు ఉపాధ్యాయుల బోధన, ఉపాధ్యాయులు మీపై ఏమైనా భౌతికంగా దాడి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్‌జేడీకి నివేదించి పాఠశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్య హక్కు చట్ట ప్రకారం ఏ ఒక్క ఉపాధ్యాయుడు పాఠశాల తరగతి గదిలో బెత్తం పట్టడానికి వీలులేదని, విద్యార్థులను భౌతికంగా దాడులు చేయకూడదన్నారు. విద్యార్థులు ఫీజులు కట్టడం లేదని, పరీక్షల సమయంలో హాల్ టికెట్లను ఇవ్వకుండా మానసిక ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఫీజులు చెల్లించే వెసులుబాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉంటుందన్నారు. విద్యార్థుల సమస్యలు ఏమైనా ఉంటే అటువంటి వారి తల్లిదండ్రులను పాఠశాలలకు పిలిచి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో తరగతుల వారీగా ఫీజుల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. పాఠశాలలో బోధించే ప్రతి ఉపాధ్యాయుడికి తప్పనిసరిగా టేట్ ఉండాలని, టీచర్ ఎలిజిబిలిటీ



టెస్ట్ (టెట్) లేకుంటే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధనకు అనర్హులని, అట్టివారితో బోధనలు కొనసాగించరాదని ఆదేశించారు. నియమనిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు విద్యార్థులు చెల్లించిన ఫీజుల నుంచి 15 శాతం ఖర్చు చేయాలని, పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని యాజమాన్యానికి డీఈఓ ఆదేశించారు.

కుల బహిష్కరణ చేసిన వారిపై చట్టరిత చర్య తీసుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న

నవతెలంగాణ-తాడూర్

డప్పులు కొట్టడం లేదని కుల బహిష్కరణ చేసిన వారిపై చర్య తీసుకోవా లని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కిరణ్మయికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా మనోహరాబాద్ గౌతాజిగూడ గ్రామంలో డప్పులు



కొట్టలేదని దళిత కుటుంబా న్ని గ్రామ బహిష్కరణ చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసి కఠినం గా శిక్షించి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని గౌతాజిగూడలో ఒక దళిత కుటుం బం గ్రామంలో డప్పులు కొట్టలేదని నేపంతో పంచాయితీ పెట్టి కుల బహిష్కరణ చేసిన వారిపైన కౌన్సిలింగ్‌తో సరిపెట్టటం కాదు, కఠినమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డప్పులు కొట్టడం అనేది ఒక కళారూపంగా మాత్రమే చూడా లని డప్పులు కొట్టడానికి కులానికి ఆపాదిస్తూ కుల ఆచారంగా చూసిన వాళ్లను కులవివక్ష పాటించిన వాళ్లుగా పరిగణించి వారిపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో అంతటి బాలస్వామి, గోరటి బాలయ్య అంతటి చెన్నయ్య అంతటి శేఖర్, అంతటి కురుమయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటాలి : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, డాక్టర్ సోల పోగుల స్వాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో గల సింథటిక్ గ్రౌండ్స్‌లో 19, 20 తేదీల్లో జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ పోటీలకు ఆగస్టు 26న కల్వకుర్తి సమీపాన గల సీబీఎం కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ ద్వారా 30మంది అథ్లెట్లను ఎంపిక చేశామన్నారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ తరపున స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ సౌత్‌జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్‌లో క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి జిల్లాకు పతకాలు తేవాలని ఆకాంక్షించారు. కందనూలు జిల్లా నుంచి 3వ తెలంగాణ స్టేట్ మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్‌కి ఎంపికై, పాల్గొనబోయే క్రీడాకారులకు వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివ కుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు శుభాశీస్సులు తెలిపారు.

తూర్పు గ్రామాల పంచాయతీలకు తాళాలు

- ప్రజా పాలన దినోత్సవంలో జెండావిష్కరణ
- కంపుకొడుతున్న పల్లెలు
- జాడపత్తలేని ప్రత్యేక, పంచాయతీ అధికారులు
- వైరల్ జబ్బులతో సతమతమైతున్న ప్రజలు





నవతెలంగాణ-ఉప్పునుంతల

సర్పంచుల పదవులు అనంతరం గ్రామాల్లో అపరిశుభ్రత, వైరల్ ఫీవర్ తాండవం చేస్తున్నాయి. ప్రత్యేక అధికారులు, పంచాయతీ అధికారులు జాడ పత్త లేకుండా పోయారు. సమస్యలు చెప్పుకోవడానికి సంబంధిత అధికారులు లేరు. పరిష్కరించడానికి అవకాశం లేదు. గత పది రోజుల కింద వచ్చిన వర్షాల ప్రభావంతో ముంపుకు గురైన విజయవాడ, ఖమ్మం బాధితుల హరిగోసలు ఎట్లా ఉన్నాయో వాటికి ఏమాత్రం తీసిపోని విధంగా ఉప్పునుంతల మండలంలోని గ్రామాల పరిస్థితులు అలానే ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని తూర్పు గ్రామాలైన పూర్వ తండా, సీబీ తండా, గువ్వలోనిపల్లి, సూర్య తండా, పిరాట్వానిపల్లి, లత్తిపూర్, అయ్యవారిపల్లి, ఈరాట్వానిపల్లి గ్రామాలకు చెందిన అన్ని పంచాయతీ కార్యాలయాలకు తాళాలు తియ్యకుండా ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అధికారుల పాలన గాలికొదిలిన పరిపాలనగా మారింది. ఇప్పటికైనా గ్రామాలపై శ్రద్ధ వహించి పేరుకుపోయిన చెత్తాచెదారాలు తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల ప్రదేశాలను గుర్తించి ప్రతి గ్రామంలో ఫాగింగ్ చేయాలని ప్రజలు సూచిస్తున్నారు. లతీపూర్ ప్రభుత్వ పాఠశాల ముందు అపరిశుభ్రంగా మారి దర్శనమిస్తున్నాయి. సీబీ తాండలో తాగునీటి ట్యాంక్ పైన మూత, జాలి లేకుండా ఉన్నాయి. పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో స్థానికంగా ఉండాలన్న నిబంధనలు ఉన్న అవి నాటికి పాటించడం లేదు. మరికొన్ని గ్రామాల్లో అధికారులు వచ్చినా ఎలాంటి చర్యలు చేపట్టకుండా వచ్చామా అటెండ్ అయ్యామా వెళ్లామా అనే విధంగా ప్రవర్తిస్తున్నారు. తప్ప గ్రామంలో అభివృద్ధిపై ఎలాంటి ఆలోచన లేకుండా ఉన్నారు. జిల్లా అధికార యంత్రాంగామైన చొరవ తీసుకొని గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ఉదయం 7గంటల నుండి వీధులలో ఉండాలి..



ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించాం ఈ కార్యక్రమంలో గ్రామా పరిధిలోని విధి నిర్వహణలో ఉన్నారా లేదా అందుబాటులో లేనట్లు అయితే గ్రామ పంచాయతీ లను సందర్శించి నిర్ధారణ రుజువు అయితే పంచాయతీ కార్యదర్శుల పై చర్యలు తీసుకుంటా

- మోహన్ లాల్, ఎంపీడీవో ఉప్పునుంతల.

నవతెలంగాణ 4
నారాయణపేట
గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com



తల్లిపాలుపై అవగాహన

నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని పగిడిమారి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో వీహెచ్ఎస్‌డీ కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులకు పిలిపించి వారికి ఆరోగ్య ఆహార విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి నెల ఒకటవ తేదీ నాడు బరువు, ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు గురించి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి, బాలామృతం, బాలమృతం ప్లస్ ఏ వయసులో ఎంత తీసుకోవాలి, ఎందుకు తీసుకోవాలి, తీసుకోవడం వల్ల లాభాలు ఏంటి అనే విషయాలపై పిల్లల తల్లులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు నరసింహులు, అంగన్వాడీ పర్యవేక్షకులు అంజలి, ఆరోగ్య కార్యకర్త సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు పార్వతమ్మ విజయలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

21న బాల బాలికలకు క్రీడా పోటీలు



నవతెలంగాణ - మాగనూర్

మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ఈనెల 21న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరులో అండర్-14 బాల బాలికలకు, అండర్-17 బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు మండలస్థాయి సెలక్షన్స్, అథ్లెటిక్స్ అండర్-8 బాల బాలికలకు, అండర్-10 బాల బాలికలకు అండర్-14, అండర్-17 బాల బాలికలకు 100 మీటర్ రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, డిస్కస్ త్రో, షాట్ పుట్, ఈవెంట్స్ నిర్వహించబడును. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు, క్రీడా పోటీలకు తీసుకెళ్లబడును. ఈ టోర్నమెంట్‌కు వచ్చే విద్యార్థులు తప్పకుండా పాఠశాల బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని నిర్వాహకులు రాకేష్ శర్మ,ఫిజికల్ డైరెక్టర్ రేణుక, పీడీలు శ్రీవాణి, పీడీ మధుసుదన్ తెలిపారు. పూర్తి వివరాలకు పీడీ ఫోన్ నెం.9010096659 సంప్రదించాలని కోరారు.

పాఠశాలకు అధునాతన కంప్యూటర్ అందజేత



నవతెలంగాణ - నర్వ

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవలే పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎం. మల్లేష్, లక్ష్మణ్ తాము పని చేసిన పాఠశాలకు గుర్తుగా ఉండేందుకు అధునాతన కంప్యూటర్‌ను అందజేశారు. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయుల కోరిక మేరకు పదోన్నతిపై వెళ్లిన మాజీ ప్రధానోపాధ్యాయులు మల్లేష్, బదిలీపై వెళ్లిన లక్ష్మన్‌లు సంయుక్తంగా తాము ఇన్నాళ్లు సేవలందించిన పాఠశాలకు గుర్తుగా విద్యార్థులు, ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం పాఠశాలకు కంప్యూటర్, మానిటర్, కీబోర్డ్, కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.40వేల విలువగల అధునాతన కంప్యూటర్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. ఉపాధ్యాయులు మల్లేష్, లక్ష్మన్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ పోస్టర్ విడుదల

నవ తెలంగాణ - ఊట్కూర్

పీడీఎస్‌యూ పోరుబాటలో 50వసంతాల స్వర్ణోత్సవ సభ పోస్టర్‌ను పీడీఎస్‌యూ తాజా, మాజీ నాయకులు మండల పరిధిలోని బిజ్వార్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, మాజీ నాయకులు గోపి మాట్లాడుతూ విద్యార్థుల పోరు పతాక సమాజ చైతన్య దీపిక, సమరశీల పోరాటవేదిక, అవినీతి పై, ఆశ్రిత పక్షపాతం పై ఆగ్రహించిన జ్వాల సమస్యలతో రణం చేసి తెలుగునాట త్యాగమయపు, విప్లవబాటను విద్యార్థులకు చూపిన దిక్సూచి పీడీఎస్‌యూ నాలుగక్షరాల పేరు పీడీఎస్‌యూ కానీ, కోట్లాది మంది విద్యార్థులకు చలానాన్ని, కాదనాన్ని అందించిన సంస్థ అన్నారు. పీడీఎస్‌యూగా పురుడు పోసుకొని 1974 నుండి 2024 అక్టోబర్ 12, 13 తేదీల నాటికీ 50ఏళ్లు నిండుతున్నదన్నారు. హైదరాబాద్ ఉస్మానియా గడ్డమీద జార్జి రక్తంతో తడిసిన ఆ బిగిపిడికిలి పతాక జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, చాంద్ పాష స్నేహలత రంగవల్లి, రామన్నయ్య సాంబయ్య తదితరుల త్యాగమయ చరిత్రతో పులకరించిందన్నారు. తెలుగునాట పరవశించింది. విద్యార్థి లోకంలో సంలీనం చెందింది. ఆ 50 వసంతాల సందర్భంగా ఈ సంవత్సరం స్వర్ణోత్సవం జరుపుకోవడానికి చారిత్రక సన్నివేశం వచ్చిందన్నారు. ఈ నెల 30న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే సభకు పీడీఎస్‌యూ విద్యార్థులు, సానుభూతిపరులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రాము, రవీందర్ రెడ్డి, అంజి, మల్లేష్, రాము, లక్ష్మణ్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు

నవతెలంగాణ - నర్వ

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం పలువురు ఉపాధ్యాయులకు వీడ్కోలు, స్వాగత సమావేశం నిర్వహించారు. గత తొమ్మిదేళ్లుగా ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి ప్రమోషన్‌పై వెళ్లిన ఎం.మల్లేష్, బదిలీపై వెళ్లిన లక్ష్మణ్ ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాల బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఎం.మల్లేష్ నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 9ఏళ్లు ఇక్కడే విధులు నిర్వహించారు. అదేవిధంగా ఉపాధ్యాయుడు లక్ష్మణ్ నర్వ మండలంలోని వివిధ పాఠశాలల్లో చాల సంవత్సరాలు పనిచేశారు. వారు కూడా పాఠశాలకు అనేక సేవలను అందించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి ఈ పాఠశాలకు బదిలీపై వచ్చారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఆర్.అయ్యన్న, మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, కార్యదర్శి ఉస్మాన్, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవరెడ్డి, సిపూర్ ప్రధాన ఉపాధ్యాయులు జనార్దన్, లంకాల ఉపాధ్యాయులు రవికుమార్, కుమార్ లింగంపల్లి ఉపాధ్యాయులు అఖీల్ పాషా, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, రమేష్, నర్వ పాఠశాల ఉపాధ్యాయులు నాగలక్ష్మి హరిశంకర్, రాజేష్, అనిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ-నర్వ



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి, రాయి కోడు, పాతర్చెడు, లంకాల, తదితర గ్రామాల్లో వెలసిన వినాయక విగ్రహాలకు బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు ఆటపాటలతో, బొడ్డెమ్మలతో, ప్రత్యేక అలంకరణలు గావించి పురవీధులలో ఊరేగించి నిమజ్జనానికి తరలించి నిమజ్జనం చేశారు.

గణేశ లడ్డు రూ.60వేలు..

మండల కేంద్రంలోని జగన్ రెడ్డిపల్లి గ్రామంలో కావలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డును రూ.60వేలకు గణేష్ లడ్డూను అదే గ్రామానికి చెందిన కావలి చంద్రప్ప సొంతం చేసుకున్నాడు. అదేవిధంగా పండ్లను కొత్తమాలే రాములు రూ.10వేలు సవాలు పాడి సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో కావలి కురుమయ్య, కొత్తమాలే రాములు, కావలి కతలయ్య, కావాలి పాండు, కావలి నవీన్, హోటల్ అంజనేయులు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రాములు, కె.భగవంతు, కె.వెంకటయ్య ఎస్.రవీందర్ రెడ్డి, బి.రాజారెడ్డి, భగవంతు, వెంకట్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, అనంతరెడ్డి, నర్సింహారెడ్డిలు న్నారు.

మిలాద్-ఉన్-నబి ర్యాలీ శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలో మిలాద్-ఉన్-నబి ర్యాలీని గురువారం శాంతియుగంగా నిర్వహించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.ముస్లిం కమిటీ సభ్యులు మిలాద్-ఉన్-నబి ర్యాలీని శాంతియుతంగా, సామరస్యంగా నిర్వహించుకోవాలని అందు కు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం, పోలీస్ పికెట్స్ ఏర్పాటు, ప్రధాన చౌరస్తాలలో బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. అందరూ శాంతియుతంగా కుల మతాల కతీతంగా పండుగ ర్యాలీని నిర్వహిం చుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అనుచిత పోస్టులు పెట్టరాదని ఇతర మతస్తులను కించపరిచే విధంగా పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాపై, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేశామని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలగాలి
- ప్రభుత్వ ఆస్పత్రిని, కేజీబీవీ పాఠశాలను తనిఖీ

నవతెలంగాణ - నర్వ

ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలను అందించాలని సూచించారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కేజీబీవీ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని విభాగాలను, ఆస్పత్రి ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి ఉద్యోగుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మందుల స్టాక్ పరిశీలించి రోగులకు సరిపడా మందులు వస్తున్నాయా లేదా? అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని నార్మల్ ప్రసవాలు ఆస్పత్రిలో జరిగాయని డాక్టర్ని అడిగారు. ఫీవర్, డెంగ్యూ లాంటి కేసులు వచ్చాయా అనీ తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. అక్కడి నుండి వెళ్లి నర్వ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంటగది, బాత్రూం తదితర వాటిని కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో సిబ్బంది రిజిస్టర్, స్టాక్ రూమ్ పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనానికి తయారు చేసిన వంటను పరిశీలించి వంట గదిని, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థినిలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడే విద్యాబోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో 100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థినీలకు సూచించారు.







23న ఛలో హైదరాబాద్ : ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ



నవతెలంగాణ - నారాయణపేట

జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ ముందర ఐఎఫ్‌టీయూ, సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.నరసింహ అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్నలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దు అని ప్రభుత్వమే సంక్షేమ బోర్డు ద్వారా ఎప్పటి లాగానే సంక్షేమ పథకాలు అందించాలని కార్మికుల యొక్క సేస్సు డబ్బులను కార్మికుల కొరకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ బోర్డు సంక్షేమ పథకాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం ఆపాలని సెప్టెంబర్ 23న హైదరాబాదులో లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి తాపీ మేస్త్రీలు, వడ్రంగి, ఎలక్ట్రికల్ వర్కర్స్, పెయింటర్స్, సెంట్రింగ్ మేస్త్రీలు, నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 23న చలో హైదరాబాద్ రాష్ట్ర సంక్షేమ బోర్డు కార్యాలయం ముందు జరిగే ధర్నాకు నిర్మాణ రంగా కార్మికులు ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ కార్యాలయం నుండి వచ్చిన అధికారికి వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు డి.నరసింహ, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప, కనుక రాయుడు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి, సెక్రటరీ బలరాం, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు

నవతెలంగాణ - ఊట్కూర్

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డ్ ద్వారా అమలు చేస్తున్న స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలను ఇవ్వాలని ప్రతిపాదన విరమించుకోవాలని తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఓ ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విషయాన్ని నిరసిస్తూ బుధవారం మండలం పగిడిమారి, ఓబ్లాపురం, గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవన ఇతర నిర్మాణా కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం సహజ మరణం శాశ్వత పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించే ప్రభుత్వం తన బాధ్యతను తప్పించుకోవాలని అలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మిక సంక్షేమ కోసమే ఖర్చు చేయాలన్నారు ఇన్సూరెన్స్ కంపెనీలను ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు వేల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలని కోరారు. 1996 భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర చట్టం నిబంధన ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ కార్మిక సంఘాలతో నియమించి వారి ఆమోదంతోనే బోర్డు నిధులు ఖర్చు చేయాలి. కానీ నిబంధన విరుద్ధంగా అడ్వైజర్ కమిటీ నియమించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఇష్టానుసారంగా వెల్ఫేర్ బోర్డు డబ్బులను కోట్ల రూపాయలను ఇతర రంగాలకు మళ్లించి దుబారంగా ఖర్చు చేసింది. కానీ నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం, పేద బడుగు బలహీన వర్గాలను న్యాయం చేస్తామని చెప్పి అధికారం వచ్చి బడుగు బల హీన వర్గాలకు చెందిన నిరుపేదలైన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమం కోసం ఆలోచించి భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే ఆలోచన ఉపసం హరించుకోవాలని ఖాళీగా ఉన్న ఏఎల్ఓ, ఏసీఎల్, డీసీఎల్ జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కేంద్రం చట్టంలో ఉన్న పెన్షన్ పిల్లలకు స్కాలర్షిప్‌లు, గృహస్తి అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రాజెక్టు రోడ్లు పెద్ద పెద్ద కంపెనీలు ఇటుక బట్టీలు పనిచేసే కార్మికులు వలస కార్మికులు అందర్నీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బోర్డులో నమోదు చేసి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిల్స్‌ని కార్మి కులకు అందించుటకు నిబంధన రూపొందించాలని తదితర డిమాండ్స్‌తో గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నను జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 23న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో జరుగు మహా ధర్నాను కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తమ పోరాటాల ద్వారా సాధించుకున్న సంక్షేమ బోర్డుని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికుల పట్ల ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హన్మంతు, క్రిష్టయ్య, చిన్న నర్సిములు, కథలప్ప, గడ్డం కురుమయ్య, కోళ్ల నాగేష్, రాఖి, కావిలి బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.



తొందరపడి ముందే కూసిన కోయిల

నవతెలంగాణ-నారాయణపేట

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్లను, డైరెక్టర్లను రద్దు చేసింది. నూతన పాలక పాలక మండలిని ఏర్పాటు చేసే క్రమంలో నిమగ్నమైంది. అందులో భాగంగా నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లను ఎన్నుకునే క్రమంలో కొన్ని నెలల నుండి తర్జన బర్జనలు కొనసాగింది. ఎట్టకేలకు సెప్టెంబర్ 16న ఆగ మేఘాల మీద ప్రొసిడింగ్ లేకుండానే ఎన్నడూ పేటలో జరగని విధంగా రైతులను ప్రజలను మసిబూసి మారేడు కాయ చేసి మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం చేయించారని రైతులు, పట్టణ ప్రజలు ఆనోట ఈనోట మాట్లాడుకొనుచున్నారు.

సెప్టెంబర్ 16న మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పుట్టినరోజు బహుమతిగా ఏఎంసీ చైర్మన్‌గా రాంపురం శివారెడ్డి/ ఆర్.సదాశివారెడ్డి, వైస్ చైర్మన్‌గా కే.హనుమంతు, డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ విధంగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతవరకు సబబు అని రైతులు ప్రజలు ప్రశ్నించుకొనుచున్నారు. ప్రొసిడింగ్ వచ్చిన తర్వాత మళ్లీ ప్రమాణస్వీకారం ఉంటుందా ఇదే సరి చేస్తారని ప్రశ్నగా మిగిలింది. ఈ విషయంపై ప్రతిపక్ష పార్టీలు కూడా నోరు మెదపడం లేదని ప్రజలు రైతులు వాపోతన్నారు. ఈ యొక్క ప్రశ్నకు చైర్మన్‌గా ఎన్నుకోబడిన వారే సమాధానం చెప్పాలని రైతులు, ప్రజలు కోరుచున్నారు. ప్రొసి డింగ్ లేకుండానే ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం చేయవచ్చునా అని బుధవారం సాయంత్రం 5:40గంటల సమయంలో నవ తెలంగాణ రిపోర్టర్ మార్కెట్ కమిటీ సెక్రెటరీని ఫోన్ ద్వారా వివరణ కోరగా పై అధికారులు చెప్పారు కాబట్టి అని చెప్పి ఫోన్ కట్ చేశారు. సరైన సమాధానం చెప్పకుండానే ఏఎంసీ సెక్రెటరీ ఫోన్ కట్ చేయడం సరైంది కాదు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-మాగనూర్

మండల కేంద్రంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక పీఆర్‌టీయూ టీఎస్ మాగనూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు, నర్సింహా రెడ్డి, వై.జనార్ధన్ రెడ్డి, తిరుపతి పాల్గొన్నారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల త్వరలో ఏకీకృత సర్వీసులు తీసుకొచ్చి ఎంఈఓ, జేఎల్, జీహెచ్ఎం, తదితర ప్రమో షన్లను ఇప్పించే బాధ్యత సంఘం తీసుకుంటుందని చెప్పారు. జీవో 317 ఉపాధ్యాయులను పంపించే బాధ్యత పీఆర్‌టీయూ దేనన్నారు. జీవో నెంబర్ 11, 12రద్దు చేయించి 5వేల పీఎస్‌హెచ్ఎం పోస్టర్ మంజూరు చేయించి ఎస్జీటీ టీచర్లకు ప్రమోషన్స్ ఇప్పించే బాధ్యత సంఘం తీసుకుంటుందన్నారు. ప్రభుత్వంతో చర్చించి 50శాతం పీఆర్‌సీని ఇప్పించే బాధ్యత పీఆర్‌టీయూ దేనన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన పీఆర్‌టీయూ కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్షునిగా బలరాం, ప్రధాన కార్యదర్శిగా ఈ.తిమ్మన, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షుల పీ.శ్రీనివాసులు, మండల కార్యదర్శిగా, వినోద్, మహిళా ఉపాధ్యక్షురాలుగా దీప, దేవిడ కుమార్‌లను ఎన్నుకున్నారు.ఇదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికైన వారిని నూతన కార్యవర్గ సభ్యులు సన్మానించారు. సమావేశంలో ఎన్నికల అధికారి డి.శేఖర్, జీహెచ్ఎంఎస్ గురురాజ్ రావు, శంకర చారి, పురుషోత్తం బాబు, కే.శ్రీనివాసులు, గోవర్ధన్, డేవిడ్ కుమార్, హుస్సేన్, వంశీ కృష్ణ, రాజు, శ్రీనివాసరావు, విశాలాక్షి, రాజిరెడ్డి, శశిరేఖ, ప్రగతి, సరిత, అనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, నరేందర్, సూర్య ప్రకాష్, శివరాజ్, విధుకుమార్, ఎంఆర్ అజయ్, సీఆర్‌పీఎస్ ఎల్ల గౌడ్, కృష్ణ, నరసింహ, పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం అవినీతిమయం

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్

నవతెలంగాణ-ధనవాడ

నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యలు పరిష్కారం కావాలంటే కలెక్టర్ కార్యాలయంలో ఒక రెవెన్యూ ఉన్నతాధికారికి ముడుపులు ముడుతున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే అక్రమాలకు, అవినీతికి పాల్పడితే పేద ప్రజలకు ఏట్లా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. అధికారి తీరు మారకుంటే తగిన ఆధారాలు బయట పెడతానని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో కూడా ప్రజల భూ సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ధరణి సమస్యలతో ఇబ్బందులు ఎందుర్కొంటుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే జిల్లా కలెక్టర్‌పై విషయంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పేట అసెంబ్లీ అధ్యక్షులు హన్మంతు, సోషల్ మీడియా ఇంచార్జి అశోక్, బీఎస్పీ నాయకులు తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాలలో.. పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టొద్దు



నవ తెలంగాణ - నారాయణపేట

అంగన్వాడీ కేంద్రాల్లో మూడో తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతున్నట్లు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల ఐసీడీఎస్ నిర్వీర్యమయ్యే అవకాశముందని, ఐసీడీఎస్ సేవలందిస్తున్న గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు సేవలకు అంతరాయం కలిగే అవకాశముందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై బుధవారం కలెక్టరేట్లోని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, పునరాలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జోషి, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు సులోచన, హేమలత పాల్గొన్నారు.

అమృత్ గౌడ్ జ్ఞాపకార్థంగా అన్నదానం



మక్తల్ : గత నెల 18న తమిళనాడు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మక్తల్ పట్టణానికి చెందిన అమృత్ గౌడ్ జ్ఞాపకార్థంగా బుధవారం పట్టణంలో వినాయక నిమజ్జనంలో కింగ్ యూత్ అసోసియేన్ వారి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అంతకుముందు రాఘవేంద్ర కాలనీలోని వారి తల్లి దండ్రులైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌కి నరసింహ గౌడ్, మాజీ వార్డ్ సభ్యురాలు పి.ధనలక్ష్మిల చేతులమీదుగా అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో కింగ్ యూత్ నాయకులు రాహుల్, సాయి కృష్ణ, శ్రీకాంత్ గౌడ్, సందీప్, అజయ్, పృథ్వి, అజయ్, మహేష్, సంతోష్, బీఆర్ఎస్ నాయకులు చిన్న హనుమంతు, శంకర్, జుట్ల శంకర్, సతీష్ గౌడు, చెన్నయ్య గౌడ్, మహిళలు పాల్గొన్నారు

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

మక్తల్ : పట్టణంలో వినాయక నిమజ్జనా ఉత్సవాలు వైభవంగా వివిధ అలంకరణలతో సిద్ధం చేసి నిమజ్జనానికి తరలించారు. ప్రతి వినాయక రథోత్సవానికి ఆజాద్‌నగర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్ ఆధ్వర్యంలో స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాలగంగాధర్ చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేశారు. ఆజాద్ నగర్ చౌరస్తాకు చేరుకున్న వినాయక రథోత్సవాలకు పూజలు నిర్వహించినారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ బాల్చేడ్ పావని మల్లికార్జున్, మున్సిపల్ వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి, ప్రతి వినాయక ఉత్సవ కమిటీ వారికి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాజుల ఆసిరెడ్డి, విశ్వ పరిషత్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి వి.భీమ్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు కే.సత్యనారాయణ గౌడ్, బీకేఎస్ జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు కోళ్ల వెంకటేష్, లక్ష్మణ్, బోయ రవి కుమార్, గొల్లపల్లి నారాయణ, గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వకుంటే నిరవధిక సమ్మె

నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలోని ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్ కార్మికులకు అర్ధ సంవత్సరానికి ఒకసారి వేతనాలు ఇస్తే ఎట్లా జీవిస్తారు? ఇచ్చే అరకొర జీతాలు కూడా ఆరు మాసాలకు ఓసారి ఇస్తారని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న బుధవారం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొండన్న మాట్లాడుతూ ఆస్పత్రులలో పనిచేస్తున్న కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రోగులకు సేవలు చేస్తారని ఆస్పత్రిలో పేషెంట్లకు సేవలు చేసే శ్రామికులకు వైరస్ /రోగాల రూపంలో కనబడకుండానే శత్రువు దాడి చేస్తదని, అంతటి ప్రమాదకర పని చేస్తున్న కార్మికుల పట్ల పాలక ప్రభుత్వాలు కాంట్రాక్టర్లు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా 5, 6, 7 నెలలకు ఒకసారి వేతనాలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలకాలని బకాయి వేతనాలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు పోరాటం చేస్తుంటే ఇప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగ కాంట్రాక్ట్ కార్మిక చట్టాలను అమలు చేయాలని, లేనియెడల కార్మికులు నిరవధిక సమ్మె బాట పడతారన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో ఆస్పత్రి సూపరింటెంట్‌కు సమ్మె పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సంతోష్, మహేశ్వరి, కవిత, అనిత, లక్ష్మి కవిత, వెంకటయ్య, ప్రకాష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటలో రూ.85 వేల గణపతి లడ్డు

మక్తల్ : మక్తల్ మున్సిపాలిటీ 7 వ వార్డు రేసింగ్ స్టార్స్ సుగురేశ్వర కాలనీ యూత్ ఆధ్వర్యంలో వెంకటరమణ టాకీస్ పక్కన గణపతి నిమజ్జనోత్సవ వేడుకల్లో భాగంగా మోనెశ్వర స్వామి గుడి పూజారి విష్ణుమూర్తి ఆచారి ఆధ్వర్యంలో లడ్డు వేలంపాటలో భక్తులు, కాలనీవాసులు పోటా పోటీగా 11 రోజులు విశేష పూజలు అందుకున్న గణపతి లడ్డు వేలం మక్తల్ పట్టణంలో అత్యధికంగా 85 వేల రూపాయలకు లడ్డు ను వేలం పాటలో ఎన్. పెద్ద ఆంజనేయులు తిరుమలాపూర్ గ్రామవాసి లడ్డును దక్కించుకున్నాడు, అలాగే పోటా పోటీగా కలశాన్ని అత్యదికంగా 51 వేల రూపాయలకు డాక్టర్ దయానంద్ గౌడ్ సొంతం చేసుకున్నాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

5

జోగులాంబ-గద్వాల

గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com

నషాముక్త్ భారత్ అభియాన్‌ను
సమర్థవంతంగా నిర్వహించాలి
• అదనపు కలెక్టర్ నర్సింగరావు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడ్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నరసింగరావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శిశు,దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల గురించి పాఠశాల, కళాశాలలో స్టూడెంట్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటైన విద్యార్థులను గుర్తించి చికిత్స అందించి పునరావాస కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి వారిని వారి కుటుంబాలకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాన్య ప్రజలు కూడా భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. పాన్, గుట్కా వంటి షాపులు పాఠశాల , కళాశాల నుండి కనీసం 100 మీటర్ల దూరంలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ సుధారాణి, డీఎస్పీ సత్యనారాయణ, హెల్త్ డిపార్టెమెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, విద్యాశాఖ ఎస్తేరు రాణి, డిసిపిఓ నరసింహ, సిడిపిఓలు సుజాత, వెంకటేశ్వరి, నాగరాణి, ఎస్ఎంబీఏ వాలంటీర్ కృష్ణయ్య, ఎన్జీవోస్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులోకి తేవాలి
• బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ పల్లయ్య

నవతెలంగాణ- జోగులంబ గద్వాల



వినతి పత్రం ఇస్తున్న పల్లయ్య

అల్లంపూర్ నియోజకవర్గం లోని 100 పడకల ఆసుపత్రి, ఐజ మండల కేంద్రం లోని 30 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలనీ బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం డీఎంహెచ్ఓ డాక్టర్ సిద్దప్పకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐజ మండలంలో ప్రజలు వైద్యం అందక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారనీ. నిర్మాణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ సీఎం కెసిఆర్ పేద ప్రజలకు వైద్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో నిర్మించిన అలంపూర్ చౌరస్తాలోని 100 పడకల ఆసుపత్రిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిందన్నారు. ఆస్పత్రిలో డాక్టర్స్‌ను నియమించక, వసతులు కల్పించక, మందులు లేక ఆస్పత్రి నిరుపయోగంగా మారిందన్నారు. జాతీయ రహదారిపై ఉన్న ఈ ఆస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేయడంతో అలంపూర్ నియోజకవర్గ ప్రజలే కాకుండా హైవేలో జరిగే ప్రమాదాల్లో గాయపడ్డవారి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరోగ్య శాఖ మంత్రి స్పందించి ఆయా ఆస్పత్రుల్లో అన్ని వసతులు కల్పించి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి: ఎస్సై

నవతెలంగాణ- ధరూర్



ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలపై కనీస అవగాహన ఉండాలని ఎస్సై జే.అబ్దుల్ సుకుర్ బుధవారం ఒకప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. కొత్త చట్టాలు 2024 జూలై 1 నుంచి అమలులోకి వచ్చాయన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ 1860 ఇప్పుడు భారతీయ న్యాయ సంహితగా మార్పు చేయబడిందని, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ -1973 ఇప్పుడు భారతీయ నాగరిక్ సురక్ష, భారత సాక్షా చట్టం 1872 ఇప్పుడు భార తీయ సాక్ష్య అధునియ అయ్యిందన్నారు. బాధితులకు ప్రభావంతమైన సహాయం, అందించడం, నేరాన్ని సులభంగా నివేదించడం, నిర్దిష్ట కాలవ్యవధిలో దర్యాప్తు పూర్తి కావడం, నిర్దిష్ట కాల వ్యవధిలో విచారణ పూర్తి చేయడం, అందుబాటు, పారదర్శకత, త్వరగా న్యాయం చేయడం, ఎక్కడ నుంచైనా సమర్పించే అవకాశం, మీ ఫిర్యాదు/ కేసు పై పురోగతి పొందడం నిర్దిష్ట కాలవ్య వధిలో ఫిర్యాదు/ కేసు పూర్తి కావడం, విచారణ పురోగతి ఫిర్యాదుదారుడుకి 90 రోజుల్లోపు తెలి యజేయ పరచడం, మహిళపై సాగే నేరాలతో పోరాటం, అనగా పెళ్లి పేరుతో మోసపూరితమైన వాగ్దానం ఉండదు. బాధిత మహిళకు ఉచిత వైద్య సదుపాయం కల్పించడం. బాధిత మహిళా గురించి వ్యక్తిగత సమాచారం వెల్లడించకుండా ఉండటం, ఆన్లైన్లో వాగ్మూలం నమోదు చేయడం, నేర సమాచారాన్ని ఎక్కడ నుంచైనా నివేదించడం, సాక్షికి భద్రత కల్పించే పథకం 2024 జులై 1 నుంచి వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 33 రకాల వివిధ నేరా లకు పెరిగిన కఠిన శిక్షలు, కొన్ని కేసులలో శిక్షలుగా సామాజిక సేవలు,83 రకాల వివిధ నేరాలకు పెరిగిన జరిమానాలు విధించడం, 23 రకాల వివిధ నేరాలకు తప్పనిసరి కనీస శిక్ష వేయడం లాంటివి జరుగుతాయని ఎస్సై వివరించారు.

ఈ నెల 20న కంటివైద్య శిబిరం

నవతెలంగాణ-జోగులాబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలోఈ నెల 20న కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన మెడివిజన్ హాస్పిటల్ వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. కంటి సమస్య లున్న వారు హెల్త్ కార్డుతో విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయానికి రావాలని సూచించారు.

పీఎం యోజన ఇన్సూరెన్స్ చేసుకోవాలి



నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో బుధవారం ప్రధానమంత్రి యోజన ఇన్సూరెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఈ ఎఫ్ ఆశ్వర్య మాట్లాడుతూ ప్రధానమంత్రి యోజన ఇన్సూరెన్స్ 18 సంవత్సరాలు నుంచి 75 సంవత్సరాల వరకు యూనియన్ బ్యాంకు లో ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నారు. రూ.20తో ఇన్సూరెన్స్ చేసుకుంటే రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి రెండు లక్షల రూపాయలు, సాధరణ మరణానికి కూడా రెండు లక్షల రూపాయలు ఇన్స్‌రెన్స్ వర్తిస్తుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా రూ.420 లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకుంటే కూడా నరేంద్ర మోడీ యువజన స్కీం కింద రోడ్డు ప్రమాదంలో మృతిచెందితే రెండు స్కీమ్లొ వర్తిస్తాయని ఆయన తెలియజేశార. అంతేకాకుండా రోజురోజుకు మోసగాళ్ళు మీ యొక్క ఆధార్ కార్డు నెంబర్, ఓటీపీ నెంబర్ అడిగితే చెప్పొద్దన్నారు. అలాగే బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని ఫోన్ చేస్తే వెంటనే యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కి లేక సిబ్బందిని కలవాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిబ్బంది, ఆర్డీవో యశ్వంత్, చాందు, లక్ష్మీకాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గొర్లఖాన్‌దొడ్డి గ్రామంలో వైద్య శిబిరం

నవతెలంగాణ - గట్టు



భవిష్య భారత్ ఎల్ టీ ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టు మండలంలోని గొర్లఖాన్ దొడ్డి, తప్పెట్లమొర్సు గ్రామస్తులకు బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ కమిటీ హాల్ వద్ద డాక్టర్ మురళీధర్ హెల్త్ చెకప్ చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. అదే విధంగా ప్రజలకు బీపీ , షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ జిలాని, స్టాఫ్ నర్స్ రాగిణి, కమ్యూనిటీ ఆర్గనైజర్ కే పరమేష్ ఆచారి, ఆశా కార్యకర్తలు జయమ్మ, గోవిందమ్మ, సుజాత అంగన్వాడీ టీచర్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు.. బ్యాంకర్లు రుణాలు అందించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని రంగాలలో రుణాలను లక్ష్యం మేరకు అందించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. బుధవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో డీసీసీ/డిఎల్ఆర్సి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతుల పంట రుణాలు మాఫీ అయిన వారికి త్వరితగతిన కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు పంట అనుబంధ రుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రుణాలను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న యూసీలను వెంటనే క్లియర్ చేసి ఎస్సీ విద్యార్థులకు కొత్త రుణాలు అందించాలన్నారు. ఇచ్చిన రు ణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలకు వ్యవసాయ మౌలిక సదుపాయాల క్రింద రుణాలు మంజూరు చేయాలని సూచించారు. చేనేత రంగానికి కూడా రుణాలు అందించే దిశగా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని సూచించారు. పంట రుణమాఫీ కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బ్యాంకర్లు, వ్యవసాయ మరియు సహకార శాఖ అధికారులు సమన్వయంతో వారికి సహకరించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే దిశగా గ్రామాలలో ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపులు నిర్వహించి బ్యాంకు రుణాలపై ప్రజలకు అవ గాహన కల్పించాలని సూచించారు. ప్రాధాన్యత రంగానికి బ్యాంకర్లు జూన్ మాసంతానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా 16.82 శాతం రుణాలు అందించగా, ప్రాధాన్యేతర రంగానికి 30 శాతం రుణాలను అందించినట్లు ఆయన తెలిపారు. అన్ని రంగాలకు బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని సూచించారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లాలోని 100 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయుటకు కలెక్టర్ ఆమోదం తెలిపి అందుకు సంబంధించిన పోస్టర్ ను బ్యాంకర్లతో కలిసి ఆవిష్కరించారు. మహిళా శక్తి క్రింద 20 మందికి మీ - సేవ కేంద్రాలను పీఎం ఈజీపి ద్వారా మోడల్ సి ఎస్ సి కేంద్రాలుగా మార్చడానికి డిఆర్డిఏ గారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీ ఆర్ డీ ఓ ఇన్చార్జ్ అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగరావు, ఎల్ డీ ఎం అయ్యపురెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఆర్బిఐ ఎల్డిఓ పృథ్వీ ఫాల్గొనీ, సి.ఎస్ సి ప్రాజెక్ట్ మేనేజర్ హరికృష్ణ , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్ భాష, చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్యా, డీ.ఈ.ఓ రవీందర్, డి.ఐ.ఈ.ఓ హృదయ రాజు, మత్స్య శాఖ అధికారి షకీలా భాను ,వివిధ శాఖల సంబంధిత అధికారులు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు విడుదల చేయాలి :ఎస్ఎఫ్ఐ

పతెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెండింగ్లో ఉన్న పాఠ్య పుస్తకాలు వెంటనే విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న పార్టీ పుస్తకాలన్నీ విడుదల చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ నర్సింగ రావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళా శాలలు ఉన్నాయనీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అందకుండా వారి చదువు ఎలా సాగుతుందని ప్రశ్నించారు. గట్టు జూనియర్ కళా శాలలో సైన్స్ చదివే విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అందలేదని, అయిజ జూ నియర్ కళాశాలలో మొదటి సంవత్సరం అర్థశాస్త్రం వృక్ష శాస్ర పుస్తకాలు రాలేదని ,దాదాపు 60 శాతం ద్వితీయ సంవత్సర వి ద్యార్థులకు వాణిజ్య శాస్ర పుస్తకాలు రాలేదని , ఎంపీసీ ఆంగ్ల మాధ్యమా పుస్తకాలు కొరతగా ఉన్నాయని జిల్లా కేంద్రం లోని బాలికల జూనియర్ కళాశాలలో 30 శాతా నికి పైగా ఆంగ్ల మాధ్యమ విద్యా ర్థులకు అందు లో ప్రధానంగా సైన్స్ విద్యా ర్థులకు పాఠ్య పుస్తకాలు అందలేదని బాలుర జూని యర్ కళాశాలలో మొదటి ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఒక్క ఆంగ్ల మధ్యమ పాఠ్య పుస్తకాలు అందలేదని గత సంవత్సర విద్యార్థుల పాఠ్య పుస్తకాలతో కాలం వెళ్లడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికంగా ఆంగ్ల మాధ్యమ పుస్తకాలు పెండింగ్‌లో ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క కళాశాలకు విద్యార్థుల సంఖ్యకు అను గుణంగా పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు రాలేదని ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అంది ంచకుండా నా ణ్యమైన విద్యను అందించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్ వైద్య విద్య లో చేరేందుకు ఎంట్రన్స్ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వా లని నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయనీ, పాఠ్య పుస్తకాలే అందుబాటులో లేకుంటే విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. విద్యా సంవ త్సరం ప్రారంభంలో ప్రవేశాలు పొందిన విద్యార్థుల పరిస్థితి ఈ విధంగా ఉంటే కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థుల భవితవ్యం ఏమిటని నిలదీశారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలు విడుదల చేయడమే కాక నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు తెలుగు ఆంగ్ల మాధ్యమ పుస్త కాలు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ ప్రశాంత్ , విద్యార్థులు రియన్ కార్తీక్ నరేష్ అజయ్ మజిల్ మొగిలి పాల్గొన్నారు.

కందకం పూడ్చాలి : వ్య.కా.స

నవ తెలంగాణ - అలంపూర్



దళిత వాడ ప్రక్కన ఉన్న కందకంను తక్షణమే పూర్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం అలంపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దళిత వాడలలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ పట్టణంలోని సంతోష్ నగర్, సంత మార్కెట్, న్యూ ప్లాట్స్ దళిత వాడల్లో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతోష్ నగర్ దళితవాడలో సీసీరోడ్లు వేయలేదని, రోడ్లు లేక వర్షం నీళ్లు రోడ్డుపై నిలిచి చెరువులను తలపిస్తున్నాయని, తక్షణమే రెండవ వార్డులో సీసీ రోడ్లు వేయాలని, అసంపూర్తిగా ఉన్న వడ్డే గుంత పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. సంత మార్కెట్ దళితవాడ పక్కన ఉన్న కందకం వల్ల కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారని, కందకంలో వర్షం నీరు చేరి విపరీతమైన దుర్వాసన వస్తుందని, దీనితో అంటు రోగాలు, విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, కందకంలో ఉన్న చెట్లను తొలగించి కందకమును పుడ్చాలని డిమాండ్ చేశారు. అక్బర్ పేట, కుమ్మరి వీధి, చిన్న దర్గా వరకు రెండు కిలోమీటర్ల మేర విస్తరించి ఉందని అన్నారు. కందకంలో చెట్లు మొలచడం వల్ల, కందకంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల, ఎస్ ఎస్ పి పంపు మోటార్ల వరకు రావాల్సిన నీళ్లు రావడంలేదని, దీనివల్ల కందకం చుట్టూ ప్రక్కల ఉన్న కాలనీల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆరోపించారు. కందకంలో ఉన్న వర్షం నీళ్లు సాఫీగా పోవాలంటే దేవాలయం దగ్గర కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, ఎస్ఎస్ పి పంపు మోటర్ల దగ్గరకు వచ్చే కందకం నీళ్లను ఎప్పటికప్పుడు మోటార్ల ద్వారా నదిలోకి పంపాలన్నారు. అక్బర్ పేట నుండి ఎస్ఎస్ పి పంపు మోటార్ల వరకు ఉన్న కందకం అన్యాక్రాంతం, కబ్జాకు గురికాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని, కందకం స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యూ ప్లాట్స్ కాలనీలో దళితులకు స్మశాన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, న్యూ ప్లాట్స్ నుండి తుంగభద్ర నది తీరానికి రావాల్సిన పరిస్థితి నెలకొన్నదని, మున్సిపల్ అధికారులు స్మశాన స్థలం కొరకు స్థలం కేటాయించాలని కోరారు. సమస్యలను పరిష్కరించని యెడల ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సర్వే చేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర యాదవ్, కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్
- సానిటేషన్ పనుల పరిశీలన

నవతెలంగాణ - అలంపూర్



అలంపూర్ పట్టణంలోని రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ చైర్పర్సన్ మనోరమవెంకటేష్ సూచించారు. బుధవారం తెల్లవారు జామున 5 గంటలకు అలంపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయమునకు వెళ్లి పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయపాలన పాటిం చాలని, వార్డులలో రోడ్లు, డ్రైనేజీలను ఎప్పటికపుడు శుభ్రం గా ఉంచాలని, వర్షపు నీరు నిల వకుండా చూడాలని కార్మికులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ సామేలు, పారిశుద్ధ్య కార్మీకులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సొసైటీ బ్యాంకు పెట్రోల్ బంక్ పరిశీలన

నవ తెలంగాణ - ధరూరు



మండల కేంద్రంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధికారులు ధరూరు సహకార సొసైటీ బ్యాంకు సీఈఓ డీ రాజు ఆధ్వర్యంలో జిల్లా అధికారులు పెట్రోల్ బంకును సహకార సొసైటీ బ్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ మధ్యకాలంలో ప్రారంభించబడిన సొసైటీ బ్యాంకు పెట్రోల్ బంకు రైతులకు ఉపయోగకరంగా ఉండేందుకు తక్కువ ధరలకు ఇుక్కెయించేందుకు పెట్రోల్ బంకును సొసైటీ బ్యాంకు న ధరూర్ మండల కేంద్రంలో నిర్మించడం జరిగిందని జిల్లా అధికారులు తెలిపారు. రైతులు సద్వినియం కోసం అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వానికి సహకారం అందించే విధంగా రైతులకు కూడా సహకరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డీజీఎం ప్రసాద్ , మేనేజర్ ఆంజనేయులు , సూపర్వైజర్ రామాంజనేయులు , సొసైటీ సీఈఓ డీ రాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వరద బాధితుల సహాయార్థం మోటివేషనల్ స్పీకర్ రవీంద్ర ధీర బుధవారం కలెక్టర్ బి ఎం సంతోష్ చేతుల మీదుగా సీఎం లీఫ్ ఫండ్ కు రూ.50వేల విరాళం అందించారు. ఉపాధ్యాయుడు రవీంద్ర ధీర ఐజ మండలం తుపత్రాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఆయన పంపే బ్యూటిఫుల్ వర్డ్స్ చదివే పాఠకులు, పాఠశాల విద్యార్థులు విరాళాలు అందజేశారు. రవీంద్ర ధీర ని అభినందిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ న్యూస్ గ్రూప్స్ లో వచ్చే బ్యూటిఫుల్ వర్డ్స్ నేను కూడా ప్రతి రోజూ చూస్తున్నానని ఉదయాన్నే ఈ విధంగా మంచి మాటలు చదవడం వల్ల ఆరోజు మొత్తం మంచి ఆలోచనలతో రోజూ వారి కార్యక్రమాలు ప్రారంభించడానికి ఉపయోగపరంగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యమంలో సెక్టరియల్ ఆఫీసర్ హంపయ్య, ఉపాధ్యాయులు సమర సింహా రెడ్డి, శేక్షావలి, మాస్టర్ జ్ఞానాదిత్య తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల పై అవగాహన



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే నష్టాలపై మల్దకల్ ఏ ఎస్ ఐ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలు వాడడం వల్ల ఆరోగ్యాలు పాడుకోవడమే కాకుండా చాలా మటుకు కుటుంబ కలహాలు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్థాలను వాడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహులు , అధ్యాపకులు, ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐ శేఖర్ , హెడ్ కానిస్టేబుల్ పూజయా, కానిస్టేబుల్ నవీన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ పోలీస్ మృతి




నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రోడ్డు ప్రమా దంలో మహిళా పోలీస్ మృతి చెందిన సంఘటన నాగార్జున సాగర్ డ్యామ్ సమీపంలో బుధవారం జరిగినచోటుచేసుకుంది . వివరాలు ఇలా ఉన్నాయి.. కేటీదొడ్డి పోలీస్ స్టేషన్ లో శ్రావణి కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

కానిస్టేబుల్ మృతి పట్ల ఎస్పీ సంతాపం ..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కానిస్టేబుల్ మరణం పట్ల ఎస్పీ టి శ్రీనివాస రావు సంతాపం వ్యక్తం చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా పరిదిలోని కేటీదొడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళ కానిస్టేబుల్ శ్రావణి నాగార్జున సాగర్ దగ్గర రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం పట్ల ఎస్పీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ లో ఎంతో బాధ్యతతో రిసెప్షన్ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళ కానిస్టేబుల్ అనుకోనివిధంగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం ఎంతో బాధకరం అని అన్నారు. బాధిత కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటూ పోలీసువ్యవస్థ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

విజేతలకు ..
బహుమతుల ప్రదానం

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానంలో బుధవారం నిర్వహించిన ఎస్ టీ ఎఫ్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలు మండలంలోని అన్ని పాఠశాలలోని విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపికైన టీం లకు ఎస్ ఎస్ యూ ఐ నాయకులు తరపున బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠ శాలల పీఈటీలు,

మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రహమతుల్లా, ఎస్ ఎస్ యు ఐ నాయకులు జుబేర్ అహ్మద్, ఖాదర్, జమాల్, పిఈటిలు, వివిధ పాఠశాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.